


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

శుక్రవారం, 20 ఫిబ్రవరి 2026

పేజీలు 13





-అధికారి రాజీనామా

-12 దాటితే వైద్యులు కరువు

ఇది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దౌర్భాగ్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖాలో ఏమిటి దయనీయం

## సంతకాలు చేసేవారు

# కరువయ్యారు!

మూడేళ్ల క్రితం అత్యంత ప్రతిష్టాత్మకంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నేపథ్యంలో 8 విభాగాలతో ఆసుపత్రిని ప్రారంభించారు. కానీ రాను రాను ఎనిమిది విభాగాలు కాస్త ప్రస్తుతం ఐదు విభాగాలకు పరిమితమైంది. దీనికి తోడు వాటిని కూడా వంతుల లా ఆసుపత్రిని నిర్వహిస్తూ రోగుల కు శాపంగా చేశారు. సాధారణంగా ప్రతి ఏటా అభివృద్ధి సాధించాల్సిన నేపథ్యంలో ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం నేపథ్యంలో కనీసం విభాగాలు కుదించుకుపోయే దారుణమైన పరిస్థితి నెలకొంది. కేవలం చెప్పుకోవడానికి మాత్రమే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాగా ప్రస్తుతం

“ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పాలన అంతా అస్తవ్యస్తంగా మారింది. ఉన్నతాధికారిని ఇటీవల గుట్టుచప్పుడు కాకుండా రాజీనామా చేయడంతో ఇతరులను ఆ పోస్టుకు కేటాయించకుండా కనీసం పర్యవేక్షణ కూడా చేయకుండా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవహారం అగమ్య గోచరంగా మారింది. 12 దాటితే కనీసం ఒక్కరంటే ఒక్కరు ఆసుపత్రి ప్రాంగణంలో కల్పించకుండా పోతున్నారంటూ రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.”

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,

### రాజీనామా చేసిన పట్టించుకోలేదు

ఇటీవల ఉన్నతాధికారిని తన పదవికి రాజీనామా చేశారు. ఆమె నగరంలో నూతన క్లినిక్ ను ఏర్పాటు చేసి ఇక్కడి వైద్య సేవలకు చరమగీతం పాడారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధానంగా అక్కడ పనిచేసే ఉద్యోగులే అక్కడి వైద్యులపై తీవ్రంగా మండిపడుతున్నారు. 12 గంటలు దాటితే కనీసం వైద్యులు చుట్టపు చూపుగా కూడా కనిపించారని విమర్శిస్తున్నారు. ఇక శనివారం ఆదివారం అంతే సంగతులు. శనివారం అక్కడ అడ్మిషన్ పొందాలంటే నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చేరి ఇక్కడి నుంచి అక్కడికి ట్రాన్స్ఫర్ అవ్వాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.

04



### సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## అహుడా గ్రీవెన్స్..

### పలు అర్జీలను స్వీకరించిన చైర్మన్ టిసి వరుణ్, వైస్‌చైర్ పర్సన్ విష్ణుచరణ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అహుడా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్ పర్సన్ విష్ణు చరణ్ తెలిపారు. గురువారం స్థానిక అహుడ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పలు అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అహుడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. అహుడ ఎం ఐ జి లేఅవుట్ లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఎవరైనా అక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నగరంలో పింక్ టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో



అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని

## సద్వినియోగం చేసుకోండి

05

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ ముఖాముఖి!!

## ఆధునిక శిక్షణే

# లక్ష్యమని స్పష్టం!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్

అనంతపురం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ ఈరోజు సమావేశమయ్యాడు. శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భాగం చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను అతను ప్రారంభించాడు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ పద్ధతులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాయోగిక పరిజ్ఞానం పొందగలరని అతను పేర్కొన్నాడు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించిన అతను వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించాడు. భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేశాడు. భోజనం రుచి చూసి ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశాడు. పరిశుభ్రతతో పాటు పోషకాహార ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించాడు. శిక్షణార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమని అతను స్పష్టం చేశాడు.

02



### ఆర్టిటి ఎఫ్ సిఆర్ఏ పునరుద్ధరణకు

## కృషి చేస్తా..

### ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : అనంతపురం జిల్లాలో ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయంలో జరుగుతున్న తీవ్ర ఆలస్యాన్ని జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గురువారం మధ్యాహ్నం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజులు కలసి ఈ మేరకు విన్నవించారు. ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ విషయంలో తీవ్ర జాప్యం కారణంగా ఆర్డిటి సంస్థకు నిర్వహణ కష్ట సాధ్యంగా మారిందని వివరించారు. సంస్థ నిర్వహణ కోసం కొన్ని ఆస్తులను విక్రయించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో వైసీపీ హయాంలో ఆర్డీటీ. సంస్థకు

మిగతా 2లో

## విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్‌కు ఘన సత్కారం..




అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఆయన ను పలువురు విద్యుత్ ఉద్యో గులు ఘనంగా సన్మానిస్తు న్నారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక ఎస్ ఈ చాంబర్ లో జే ఏ ఓ సయ్యద్ బాబా ఫక్రుద్దీన్, ప్రవీణ్, కాంట్రాక్టర్ బాబు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉద్యోగులు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ అందరి మన్ననలు పొందుతుండడం అభినందనీయమన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : చత్రపతి శివాజీ హిందూ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పరాక్రమశాలి, దీశాలి అని రేయ్ కటిక సంక్షేమ సంఘం బాధ్యులు కృష్ణాజిరావ్, రాజారావు అన్నారు. గురువారం పట్టణంలోని గుంతకల్లు ప్రధాన రహదారి వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను రేయ్ కటిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. చత్రపతి శివాజీ మహారాజ్ భక్తికి మెచ్చిన భ్రమరాంబ అమ్మవారు ఆయనకు శ్రీశైలంలో స్వయంగా ఖడ్గాన్ని ప్రసాదించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేయ్ కటిక సంక్షేమ సంఘం సభ్యులు నరసింగరావు, చంద్రశేఖర్, ప్రభాకర్ రావు, శేఖర్ రావు, రవి రావు, సాయి కిరణ్, సాయి కుమార్, మహేష్ రావు, ఎర్రి స్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక గ్రామ సచివాలయం నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సింగల్ విండో చైర్మన్ కంచరాముడు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మరాఠీ మహారాజ చత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని, కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు వినోద్ కుమార్, భార్గవి, పరిభిన, రిటైర్డ్ టీచర్ నాగరాజు, ధనంజయ రెడ్డి ఎర్రగుడి ఎర్రిస్వామి, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనంజయ, ఈశ్వర్, తిప్పేస్వామి, శివ, అమర్, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప సొసైటీ చైర్ పర్సన్‌గా కంచి రాముడు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప సహకార సంఘం చైర్మన్ పర్సన్ గా కంచి రాముడు నియమితులయ్యా రు. అర్ సి ఎస్ గుంటూరు నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గురువారం సహకార సంఘం చైర్ పర్సన్ గా కెంచరాముడు పదవి బాధ్యతలు చేపట్టారు. కమిటీ సభ్యులుగా కె ఈశ్వర్, ఎన్ లక్ష్మీబాయిలను త్రిసభ్య కమిటీని నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ కంచరాముడు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తనపై నమ్మకంతో అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, రైతు సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పదవి రావడానికి కృషి చేసిన టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఎస్ పాండురంగ పాల్గొన్నారు.

# విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### ఏవో వెంకట కుమార్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం రైతులకు అందించే ప్రతి సంక్షేమ పథకానికి.. విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరి చేసిందని.. పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనంతపురం ఏవో వెంకట కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రికరణ, ఎరువుల పంపిణి, తదితర పథకాలు పారదర్శకంగా అందాలంటే... విశిష్ట గుర్తింపు సంఖ్య లింకు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా ఇంకా 2000 మంది రైతులు.. విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకోలేదని, క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు కూడా .. గ్రామాలకు వెళ్లి రోజు... పర్యవేక్షిస్తున్నారని, రైతులు ఓటిపిల ద్వారా రిజిస్ట్రేషన్ కు వెనుకాడే ఎస్ఎంఎస్ ఆధారిత స్వీయ–రిజిస్ట్రేషన్ లింక్‌ను ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో.. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకొని రైతుల జాబితా.. ఆర్ఎస్కే కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని, నమోదు చేసుకొని వారు వెంటనే... రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు యాప్ ను కూడా రైతు లందరికి అందుబాటు లోకి తెస్తుందని, ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాల సేవలు మరింత సులభంగా తరం చేసేందుకు, పండించిన పంటలకు ముందస్తు సమాచారం ,మార్కెట్ వివరాలు, వాతావరణం వివరాలు ప్రభుత్వ పథకల వివరాలు పొందుపరచడం జరుగుతుందని, తప్పనిసరిగా రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఉబేరిజషన్ యాప్ కూడా రైతులకు ప్రభుత్వం అందుబాటులో తెచ్చిందని, సమీపములోని అన్నీ రకాల పనిముట్లు కలిగిన బాడుగకు ఇచ్చే వారి వివరాలు, ధరలు , డ్రోన్ వివరాలు ఈ యాప్ లో ఉంటాయని తెలిపారు. రైతులు.. తప్పనిసరిగా సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి.. వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా.. తమ సెల్ ఫోన్ లో... గౌతమ్ ప్రవేశపెట్టిన యాప్లను ఇన్స్టాల్ చేసుకుని... వ్యవసాయ సమాచారం, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో వెంకట్ కుమార్ తెలియజేశారు.

## కష్టకాలంలో నీటి తొట్టెనుండి
# వృథాగా పోతున్న నీరు

### పట్టించుకోని పంచాయతీ శాఖ అధికారులు



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలో కరెంటు వస్తే చాలు నీటి తొట్టి నిండి వృథాగా గ్రామ వీధుల గుండా ప్రవహిస్తుంది. ఈ విధంగా మీరు వృధాగా పోవడం వల్ల రోడ్లన్నీ జైలమయమై మురికిగా తయారవుతున్నాయి. ఈ దృశ్యాన్ని చూసి చూడనట్లు ప్రవహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ, హెల్త్ సిబ్బంది, ఈ నీరంతా రోడ్లమీద ప్రవహిస్తూ మురికిగా తయారై దోమల ఆవాసాలకు సిద్ధంగా ఉంటుంది. ఒక్కసారి కూడా హెల్త్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ వేయరు. వెంటనే ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి రోడ్లు ఈ మీరు ప్రవహించకుండా చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అహుడా గ్రీవెన్స్..

▸▸ మొదటి పేజీ తరువాయి

సూచించారు. కార్యక్రమం లో కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కె ఎం డి ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుశ్యంత్, డి ఈ రేవంత్, జేపీవో హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ పునరుద్ధరణకు కృషి చేస్తా..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. అప్పట్లో సకాలంలో పాలకులు స్పందించని కారణంగా ఇది వారసత్వంగా కొనసాగుతోందన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో చర్చించి త్వరగా ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించేలా చూడాలని విన్నవించారు. ముఖ్యమంత్రి శుక్రవారం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ప్రజా ప్రతినిధుల విన్నపం మేరకు ముఖ్యమంత్రి స్పందిస్తూ, ఆర్డిటికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే చాలాసార్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లామని సీఎం. గుర్తు చేశారు. ఈ విషయంపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన భరోసా కల్పించారు.

## ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం



కంబదూరు, మేజర్ న్యూస్ : ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం నెలవంక బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కనిపించినందున రంజాన్ మాసం ప్రారంభమైందని మత పెద్దలు తెలిపారు. గురువారం పవిత్ర రంజాన్ మాసం తొలి ఉపవాస దీక్షలు(రోజా) ప్రారంభం అయ్యాయి. కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జామియా మసీదులో తొలి ఉపవాస దీక్షను పిల్లలు పెద్దలు అందరూ కలిసి వారు తెచ్చిన పండ్లు ఫలహారాలు ఒకరికి ఒకరు తినిపించుకొని సాయంత్రం 6:30 నిమిషాలకు కఠిన ఉపవాస దీక్షను(ఇఫ్తార్) విరమించారు. . ప్రత్యేక తరావి నమాజులో ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ను కంఠస్థం చేసిన హాఫీస్ ఏ ఖురాన్ మౌలీలు తరావి నమాజులో వినిపిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు (సేహరి) ఆహారం తీసుకోవడాన్ని ముగించి, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత (ఇఫ్తార్) తో కఠిన ఉపవాసాన్ని ముగిస్తారు. రంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని జకాత్, రూపంలోను ఫిత్రా రూపంలో పేదలకు దానధర్మాలు చేస్తారు.

## గాయపడిన వాటర్ మ్యాన్ కు రూ.30వేలు ఆర్థిక సహాయం అందించిన జెడ్పిటిసి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన సత్యసాయి వాటర్ వర్క్ లో పనిచేస్తున్న వాటర్ మ్యాన్ సూరి రామసాగరం, అంకంపల్లి గ్రామాల్లో వాటర్ మాన్ గా పని చేస్తూ రామసాగ్రము గ్రామానికి డ్యూటీ నిమిత్తం ద్విచక్రవాహనంలో పోతుండగా, వాహనానికి జింక అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందకు పడడంతో గాయలవడంతో, జడ్పీటీసీ మమత త్రిలోక్ రెడ్డి గాయపడిన సూరిని దుద్దేకుంట గ్రామంలో పరామర్శించి 30వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. జెడ్పిటిసి వెంట దుద్దేకుంట సర్పంచ్ రత్నమ్మ, రామసాగరం గోవింద రెడ్డి, దుద్దేకుంట రామాంజనేయులు, ఎర్రిరస్వామి తదితరులు ఉన్నారు.

## జీసస్ విజన్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఏర్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఏఎంజి 777 చర్చి జీసస్ విజన్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు అనంత పురం జిల్లా పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దైవజనులు యేసయ్య, వైస్ ప్రెసిడెంట్ అనిల్ గురువారం తెలిపారు. ప్రెసిడెంట్ గా జాషువా ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ గా లేపాక్షిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సెక్రటరీగా జీవరత్నం, జాయింట్ సెక్రటరీగా తిమోతి, ట్రెజరర్ గా డేనియల్, ఈసీ సభ్యులుగా ఎం ప్రసాద్, ఎం రాజేష్, బి.రాజేష్, హెబల్ ఎన్నికైనట్టు తెలిపారు. క్రైస్తవుల ఐక్యత, సమస్యల కోసం కృషి చేస్తామని కొత్తగా ఎన్నికైన పోస్టర్ ఫిలోషిప్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్ అసోసియేషన్ సెక్రెటరీ వరప్రసాద్, జాయింట్ సెక్రెటరీ కొరియర్ డానియల్ పాల్గొన్నారు.

## ఆధునిక శిక్షణే లక్ష్యమని స్పష్టం!!

▸▸ మొదటి పేజీ తరువాయి



అనంతరం శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని అతను అడిగి తెలుసుకున్నాడు. తరగతుల నిర్వహణ, శారీరక శిక్షణ, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించాడు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా శిక్షణ కేంద్ర డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించాడు. శిక్షణతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత అవసరమని అతను పేర్కొన్నాడు. సమాజానికి సేవ చేయడమే పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశాడు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణ కేంద్ర డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, సీఐ యువరాజు, ఆర్ఐలు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మొండిచెయ్యి

## వైఎస్ ఆర్ సిపి ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీవ్రద్రోహం చేసిందని వైఎస్ఆర్సిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నికల్లో ఇంటింటికి తిరిగి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఉద్యోగం లేదు కనీసం ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడంలేదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కనీసం సొంత జిల్లాకు అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడు అన్నారు.కనీసం ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధి కి రూపాయి నిధులు ఇవ్వకుండా నమ్మి ఓట్లేసిన ప్రజలను మభ్య పెడుతున్నారు అని విమర్శించారు. అనంతపురం జిల్లా టూరిజం కు నిధులు ఇవ్వకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టకుండా ద్రోహం చేశారన్నారు.ఇప్పటికే అర్హులైన పింఛన్లు




తొలగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులకు కూటమి ప్రభుత్వం మోసం చేస్తుంది అన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇంతవరకు ఒక్క కొత్త పింఛను ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుంది అన్నారు.ఇప్పటికైనా కనీసం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా కార్యదర్శి రాకేష్ పవన్ కుమార్ కురుబ శివయ్య రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈగా శేషాద్రి శేఖర్ ఏడాది పూర్తి

## శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ శాఖ ఉద్యోగులు సిబ్బంది



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ అనంతపురం ఎస్ ఈ గా శేషాద్రి శేఖర్ ఏడాది నీ పూర్తి చేసుకున్నారు. అనంతపురం విద్యుత్ శాఖలో వివిధ స్థాయిలలో పనిచేసిన ఆయనకు ఆయన సేవలను గుర్తిస్తూ గత ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన అనంతపురం జిల్లా ఎస్ ఈ గా నియమిస్తూ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ ఈ గ తన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిబద్ధతతో విద్యుత్ శాఖకు లాభాలను చేకూర్చే దిశగా అదే విధంగా ఉద్యోగులను వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ఆయన తన ఏడాది కాలాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం ఉద్యోగులు సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సంబరాలను నిర్వహించేందుకు ఉద్యోగులు సిద్ధమయ్యారు.

# పాఠశాల వికాసానికి దంపతుల ఉదారత

### - మాకొడికిలో రూ.41,116లు విరాళం

### మాకొడికి గ్రామానికి చెందిన రాజన్న సునీలా దంపతులు రూ.41,116లు విరాళం అందజేత

శెట్టూరు, మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న స్థానిక శాసనసభ్యులు సురేంద్ర బాబు పిలుపుకు మాకొడికి గ్రామంలో గొప్ప స్పందనను తెచ్చింది. ఆయన పిలుపుతో స్ఫూర్తి పొందిన గ్రామానికి చెందిన కురుబ రాజన్న, సునీలా దంపతులు పాఠశాల అభివృద్ధి నిధి కోసం రూ. 41,116ల భారీ విరాళాన్ని ప్రకటించి తమ సేవా నిరతిని చాటుకున్నారు. వృత్తిలో బాధ్యత - సామాజిక సేవలో





ముందంజ : రాజన్న ఒక ప్రైవేట్ ఫర్టిలైజర్ కంపెనీలో విధులు నిర్వహిస్తుండగా, ఆయన భార్య సునీలా క్రైరేవు సచివాలయంలో ఏఎన్ఎంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. తమ కష్టార్జితం నుండి కొంత భాగాన్ని సమాజ శ్రేయస్సు కోసం, ముఖ్యంగా విద్యార్థుల చదువు కోసం కేటాయించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యుల అండదండలతో : కేవలం తమ నిర్ణయం మాత్రమే కాకుండా, రాజన్న తల్లిదండ్రుల సహకారం మరియు ప్రోత్సాహంతో ఈ విరాళాన్ని ప్రకటించడం విశేషం. పెద్దల ఆశీస్సులు, యువత ఆలోచనలు కలిస్తే గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ఈ కుటుంబం నిరూపించింది. పాఠశాల అభివృద్ధికి నడుం బిగించిన ఈ దంపతులను గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు సాదరంగా అభినందించారు.

# ఎక్కడైనా నీటి వృధా జరిగితే చర్యలు తప్పవు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలో ఎక్కడైనా నీటి వృధా జరిగితే చర్యలు తప్పవని, జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అన్నారు. గుంతకల్ పట్టణంలోని పురపాలక సంఘం నాన్ పీహెచ్ వర్కర్స్ అటెండెన్స్ ను మున్సిపల్ కమిషనర్ గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. తమ పరిధిలోని వీధిలో ఎక్కడ గాని వాటర్ లీకేజీలు, రోడ్డులో వృధాగా నీరు వెళ్లరాదని అలా వెళ్లినచో వారికి వెంటనే ఫైన్ విధించాలని ఫిట్టర్ లకు సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని వృధా చేయరాదని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ట్యాక్స్ కలెక్షన్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ నందు రూ. 3 లక్షలు కలెక్షన్ జరిగినట్లు తెలిపారు. పన్ను వసూళ్లపై నిర్లక్ష్యం విడిచి పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జయరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ ఎర్రిస్వామి, రామాంజనేయులు, సచివాలయం అడ్మిన్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.





# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

కదిరి, మేజర్న్యూస్ : పట్టణంలోని హిందూపురం క్రాస్‌లో రోడ్డుకు ఆనుకొని విద్యుత్ స్తంభాన్ని హిందూపురం ఆర్టీసీ బస్సు ఢీ కొంది. దీంతో ఒక్కసారిగా బస్సులో దాదాపు 40 మందిపైగా ప్రయాణికులు ఉల్లిక్కిపడ్డారు. విద్యుత్ ఇనుప కావడంతో విరిగిపోకుండా వంగిపోవడం జరిగిందని, అదే సిమెంటు విద్యుత్ స్తంభం విరిగిపోయి బస్సుపై పడివుంటే బస్సుకు విద్యుత్ వ్యాపించి బస్సులో ఉన్న ప్రయాణికులు విద్యుత్ షాక్ కొట్టేదని, తృటిలో పెద్ద పెనుప్రమాదమే తప్పిందని పట్టణవాసులు వాపోయారు. హిం దూపురం క్రాస్‌లో మలుపుకుకొని ఆనుకొనే విద్యుత్ స్తంభం ఉందని,ఈ స్తంభాన్ని మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు పట్టించుకోలేదన్న విమర్శలు సైతం ఉన్నాయి. హిందూపురం సర్కిల్ ప్రాంతంలో ఎప్పుడూ ట్రాఫిక్ సమస్య ఉంటుందని, పోలీసులు సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదని, కనీసం ఆ ప్రాంతంలో హోంగార్డులు, పోలీసులను నియమిస్తే సమస్య నెలకొనకుండా చూస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవని పట్టణవాసులు పేర్కొంటున్నారు. అలాగే ఈ నెల 27వ తేదీ నుంచి శ్రీ లక్ష్మినరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని, పట్టణంలో మరింతగా ట్రాఫిక్ సమస్య నెలకొనే అవకాశం ఉందని, విద్యుత్ శాఖ అధికా రులు స్పందించి హిందూపురం క్రాస్‌లో రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తం భాన్ని తీసివేసి మరోచోట ఏర్పాటు చేయాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపచేయాలి

## 23, 24వ తేదీలలో కలెక్టరేట్ వద్ద 30గంటల నిరవధిక దీక్ష




ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ నగదు సాయాన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. గురువారం ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ దీక్షకు సంబంధించి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తెచ్చిన దుర్మార్గమైన చట్టాన్ని మారుస్తామని నమ్మ బలికిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఆదిశగా చర్యలు చేపట్టలేదని వాపోయారు. కౌలు రైతుల సమస్యలను ఇంతవరకు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం చేసే కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండా భూ యజమానులకు, భూస్వాములకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. కౌలు రైతుల ఆదుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 23, 24వ తేదీలలో కలెక్టరేట్ వద్ద 30 గంటల నిరవక దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సీనప్ప, జ్ఞానమూర్తి, సిద్ధప్ప, సుంకన్న, పొట్టిపాడు రామాంజనేయులు, వెంకట్ రాములు, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జంట హత్యల కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు

## ముద్దాయిలను అరెస్ట్ వివరాలను మీడియాకు వెల్లడించిన సీఐ కౌలుట్లయ్య

పుట్లూరు, మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామంలో జరిగిన తల్లి,కుమారుడు జంట హత్యల కేసును శింగనమల పోలీసులు చేదించారు.ఈనెల 2వ తేదీన రాత్రి 10గంటల సమయంలో జరిగిన హత్యల వెనుక మిస్టరీ వీడింది.ఈ వివరాలను శింగనమల పోలీస్ స్టేషన్ లో సీఐ కౌలుట్లయ్య శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ , గార్లదిన్నె ఎస్ఐ మహమ్మద్ గౌస్ ,నార్పల ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ తరిమెల గ్రామానికి చెందిన దండోరా నల్లప్ప ఇద్దరు భార్యలు వుండేవారని అతను అనారోగ్యంతో మృతి చెందారని తెలియజేశారు.వారికి సంబంధించిన భూమి,ఇండ్లు నల్లప్ప చిన్న భార్య దండోరా ఎల్లమ్మ మరియు చిన్న కుమారుడు దండోరా అంబేద్కర్ చిన్నా పేరు మీద నల్లప్ప పెద్ద భార్య లక్ష్మీదేవి ఆమె కుమారులకు తెలియకుండా చేయించుకున్నారని ఈ విషయంలో లక్ష్మీదేవి దండోరా మాదిగ జగ్జీవన్ రామ్ మోహన్, దండోరా ఓంకార పిట్టి మరియు అతని స్నేహితులయిన శ్రీనివాసులు, సాయి కరణ్ లు కలిసి కొడవండ్లతో ఎల్లమ్మ ఆమె కుమారుడు దండరా అంబెద్కర్ ను ఇష్టానుసరంగా నరికి చంపినట్లు విచారణలో తేలిందని తెలియజేశారు. నిందితులు శింగనమల



మండలం తరిమెల గ్రామానికి చెందిన మాదిగ దండోరా జగ్జీవన్ రామ్ మోహన్, మాదిగ దండోరా ఓంకార్ పిట్టి,మాదిగ దండోరా లక్ష్మీదేవి,గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు,పెద్దవడుగూరు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన బోయ మండ్ల సాయి కిరణ్ లను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు తెలియజేశారు. నిందితులపై పియస్ సీఆర్ నెంబర్ 11/2026, యూ/యస్ 103(1) 61(2) ఆర్/డబ్ల్యూ 3 (5) బియన్ యస్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. తమకు రాబడిన సమాచారం మేరకు ఈనెల 18వ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో పాత కల్లూరు,తరిమెల రోడ్డు ప్రక్కన విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వివరించారు.

# రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించండి

### క్షేత్రస్థాయిలో రైతులతో ఆర్డిఓ ముఖాముఖి

### కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబు



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతర్లపల్లి గ్రామం నందు ఆర్డీవో వసంత్ బాబు, తహసిల్దార్ ఈశ్వరమ్మ రీ సర్వే భూమి హక్కులపై గ్రామ రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రీ సర్వేలో గ్రామ రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ సర్వే కార్యక్రమం ద్వారా రైతులు తమ భూమి హద్దులు విస్తీర్ణం రికార్డులను సరిచేసుకునే అవకాశం ప్రతి రైతుకు లభిస్తుందని అందువలన ప్రతి రైతు ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని అంతేకాకుండా క్షేత్రస్థాయిలో సిబ్బందికి రీసర్వే పై పలు కీలక సూచనలు జారీ చేశారు. రీ సర్వే కార్యక్రమం చేపట్టే ముందు సంబంధిత రైతులందరికీ తప్పనిసరిగా ఒకరోజు ముందే ముందస్తు నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు మొత్తం రీ సర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకతతో నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రీ సర్వే షెడ్యూల్ పద్ధతుల గురించి రైతులందరికీ సమగ్రంగా స్పష్టంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆర్డిఓ క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా ముచ్చటించారు. రైతులు తమ భూముల రీ సర్వేకు సంబంధించిన అనేక అంశాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల సమస్యలను ఆర్డిఓ ఓపికగా విని వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే రీ సర్వే ప్రక్రియ వివరనాత్మక పద్ధతిని రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గౌతం, మండల సర్వేయర్, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించండి ప్రాచీన కళను కాపాడండి...

**-పరిటాల సునీత**



రామగిరి మేజర్ న్యూస్: చేనేత వస్త్రాలను ధరించండి ప్రాచీన కలను కాపాడండి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత మరియు జౌళి పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో శాసనసభ ఆవరణలో "చేనేత వస్త్రాలను ధరించండి ప్రాచీన కలను కాపాడండి, మన దేశ చేనేత కాలాత్మక సంపదను ప్రోత్సహించి కాపాడండి" అనే నినాదంతో చేనేత స్టాల్స్ ను ఏర్పాటుచేసి, రాష్ట్రంలో పేరుగాంచిన వస్త్రాలను ఎగ్జిబిషన్‌లో ఉంచారు. ఆ స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సందర్శించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేశారు.

## ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా నాగరాజు



బుక్కరాయసంద్రం మేజర్ న్యూస్: మండల డిప్యూటీ తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్న నాగరాజును ఇన్చార్జి తహసిల్దారుగా నియమించనున్నారు. ఇక్కడ తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ మూర్తి ఆరోగ్య సమస్య కారణంగా ఉన్నతాధికారులను పది రోజులు సెలవు కావాలని కోరినట్లు సమాచారం. శ్రీధర్ మూర్తి ఆరోగ్య సమస్య కుదట పడిన తర్వాత మళ్లీ తిరిగి విధులకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అప్పటివరకు ఇన్చార్జి తహసిల్దారుగా నాగరాజును కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు రావాల్సి ఉంది.

## సంతకాలు చేసేవారు కరువయ్యారు

▸▸ మొదటి పేజీ తరువాయి

దర్శనమిస్తోంది. ఇక్కడ వైద్య సేవలకు ప్రతిరోజు ఎంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

**నోరు మెదపని ఉన్నతాధికారుల మౌనం :** ఇక్కడి ఉన్నతాధికారులు నిసిగ్గుగా తాము ఏమీ చేయము ఆసుపత్రి భ్రష్టు పట్టిన తాము పట్టించుకోమనే దౌర్భాగ్యంగా వ్యవహరిస్తున్నారు. రోజువారి మామూళ్లకు అలవాటు పడిన ఇక్కడి అధికార యంత్రాంగం కేవలం కమిషన్లు దొబ్బేసి తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం ప్రోటోకాల్ అనుభవిస్తూ ఏసీ గదులలో సేద తీరుతున్నారే తప్ప నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం రోగుల బాగు పట్టించుకునే నాథులే కరువయ్యారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా అని కేవలం చెప్పుకోవడమే తప్ప ఒరిగిందేమీ లేదంటూ విమర్శిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి - ఎంఈఓ 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. గురువారం మండలంలోని కొత్త కడమలకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని విద్యార్థులందరికీ అందిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ అమలు చేస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితమ్మ, శివ పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమయపాలన పాటించండి

**- తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ - సిబ్బంది కొరత తీర్చాలని ఆదేశాలు**

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించగా అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముందస్తు సమాచారం లేకుండా జరిగిన ఈ సందర్శనలో కార్యాలయ పనితీరు, ప్రజా అమలు విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ పిజిఆర్ఎస్, ఆర్ ఓ ఆర్, జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ ఫైళ్ల వివరాలు, రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ సంబంధిత అభ్యర్ధనల పరిష్కార స్థితిని సమీక్షించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకున్నారు. సేవలు ఆలస్యం కాకుండా సమయపాలన పాటించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని విభాగాల్లో ఫైళ్ల పెండింగ్ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్నీ తహసీల్దార్ ఆఫీస్ లో నందు గాని రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ నందు గానీ ఎవరైనా అనధికారిక వ్యక్తులు ఉన్నచో తగు చర్యలు తీసుకోబడునని కలెక్టర్ తెలియజేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ ఆ లోటును తీర్చేందుకు తక్షణమే అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీతో సిబ్బంది అప్రమత్తమై, కార్యాలయ పనితీరులో మరింత క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధు నాయక్, వీఆర్వో, రేవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

### వైకాపా ఎన్ని నాటకాలు ఆడినా

# రైతులు నమ్మరు

**తెదేపా మండల కమిటీ నాయకులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతుల పేరుతో వైకాపా నాయకులు నాటకాలు ఆడితే రైతులు మిమ్మల్ని ఎవరు నమ్మరని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మండల కార్యదర్శి జంగడి గోవిందు, పిఎసిఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారుల ద్వారా పప్పు శనగ కు రూ.5875లు మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. ప్రకటన చూసిన వైకాపా నాయకులు తాము రైతులను ఏదో ఉద్ధరిస్తామన్నట్లు పప్పుశనగను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులకు మెమోరాండం సమర్పించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం పప్పుశనగకు మద్దతు ధర ప్రకటించిందని, త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి పంటను కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఐదేళ్లు రైతులకు మేలు చేయని వారు ప్రస్తుతం రైతుల తరపున మాట్లాడడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఇది వరకే కందులకు ఎక్కడా లేని విధంగా రూ.8000లు మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకున్నట్లు తెలిపారు. పంట కొనుగోలు చేసిన రెండు రోజులకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషి ఎంతో ఉందని స్పష్టం చేశారు. వైకాపా నాయకులు ఎన్ని డ్రామాలు ప్రదర్శించి సాక్షి పత్రికలో వార్తలు రాయించినా రైతులు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు నాటకాలు ఆడడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎం రామాంజనేయులు, కండక్టర్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఇంద్రావతి సుధాకర్, ఎన్ నరేష్, శంకర సుదర్శన్, చంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన..



పుట్లూరు, మేజర్ న్యూస్: నేడు శుక్రవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఫుల్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని ఆంజనేయస్వామి మాన్యం వెనకవైపున రూ. 4.50 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కు భూమిపూజ ఉ 9:30 ని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అలాగే అర్జాస్ స్టీల్ ప్లాంట్ ఎదురుగా కంపోస్టు యార్డ్ సమీపంలో మురుగు నీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు కు ఉ.10 గం భూమిపూజ కార్యక్రమం కలదు. జెసి పార్క్ ఎదురుగా రూ. 40 కోట్లతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్ నిర్మాణానికి భూమిపూజ ఉ-11గం లకు కార్యక్రమం కలదు. కావున తాడిపత్రి పట్టణ జనసేన , బీజేపీ నాయకులు , తెలుగుదేశం పార్టీ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు , తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు , అనుబంధం సంస్థ నాయకులు మరియు కార్యకర్తలు ఉ.9గం జెసి పార్క్ వద్దకు చేరుకోవాలని తెలిపారు. అనంతరం జెసి పార్క్ వద్ద అల్పాహారం ఏర్పాటు చేయడమైనది.

## అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని సద్వినియోగం చేసుకోండి



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** భారతీయ వాయుసేన నిర్వహిస్తున్న అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అభ్యర్థుల కోసం ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ముఖ్య ద్వారం), గుంటూరు,నందు ఉదయం 6:00 నుండి 10:00 గంటల వరకు దిగువ ఇవ్వబడిన విధముగా నిర్వహించనున్నారన్నారు.

**ర్యాలీ తేదీలు:–**

**మార్చి 09:** ఏపీ మరియు తెలంగాణ మహిళా అభ్యర్థులకు,
**మార్చి 12:** ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు,
**మార్చి 15:** తెలంగాణ పురుష అభ్యర్థులకు జరుగుతాయన్నారు.

**అర్హతలు:** అవివాహిత పురుష మరియు మహిళా అభ్యర్థులు. వయస్సు 02 జూలై 2005 – 02 జనవరి 2009 మధ్య జన్మించి ఉండాలని, **ఎత్తు:** కనీసం 152 సె.మీ. (స్త్రీ .. పురుషులు)

**విద్యార్హత:-** ఏదైనా స్ట్రీమ్ లో ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా మూడు సంవత్సరాల డిప్లమా ఇంజనీరింగ్ లేదా రెండు సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత అయి ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50% మరియు ఇంగ్లీషులో 50% మార్కులు తప్పనిసరిగా ఉండాలన్నారు.

**అవసరమైన పత్రాలు:** ఒరిజినల్ లేదా డిజి లాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికెట్లు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పాస్ అయిన సర్టిఫికెట్లు, డొమిసైల్ సర్టిఫికెట్,ఎన్సిసి సర్టిఫికెట్ ( ఒకవేళ ఉంటే)

◆ ఆధార్ కార్డ్ ◆ యాక్టీవ్ ఈమెయిల్ అండ్ మొబైల్ నెంబర్ ఇటీవల పాస్పోర్ట్ సైజు కలర్ ఫోటో యొక్క పది కాపీలు

◆ ప్రతి ఒక్క సర్టిఫికెట్ ఆరు జిరాక్స్ కాపీలు కలిగి ఉండాలన్నారు.

**ర్యాలీ తేదీ మరియు సమయం:-** 9 మార్చి 2026 – ఆంధ్రప్రదేశ్ మరియు **తెలంగాణ మహిళా అభ్యర్థులు....** 12 మార్చి 2026 – ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు... 15 మార్చి 2026 – తెలంగాణ పురుష అభ్యర్థులకు ర్యాలీకి ముందస్తు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అవసరం లేదని, సర్టిఫికెట్ కాపీలతో నేరుగా హాజరుకావచ్చునన్నారు. ఈ ర్యాలీ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు చేయటం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్‌ను చూడగలరు లేదా జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ వారిని సంప్రదించాలని తెలియజేశారు.


## రీ సర్వేపై ఆర్డీవో పరిశీలన



**తాడిమర్రి, మేజర్ న్యూస్ : -** మండల కేంద్రంలోని తాడిమర్రి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రీ సర్వే కార్యక్రమాలపై ఆర్డీవో మహేష్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. మండల పరిధిలో రీ సర్వే జరుగుతున్న గ్రామాల వివరాలు, భూమి యజమానుల సమాచారం, వారికి చెందిన భూమి విస్తీర్ణం తదితర అంశాలపై ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. భూమి యజమానుల పూర్తి వివరాలు, ఆధార్, పట్టాదార్ పాస్‌బుక్ సమాచారం సరైన విధంగా నమోదు చేయాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రికార్డులను పారదర్శకంగా, సక్రమంగా సిద్ధం చేసి, భూస్వాములకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా మండలంలోని దాడితోట గ్రామంలో రీ సర్వే ప్రారంభ కార్యక్రమాన్ని కూడా ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్న కొలతలు, సర్వే సిబ్బంది పనితీరు, గ్రామస్తుల సహకారం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే పనులు వేగవంతంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, సర్వే అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం





**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని నిడిగల్లు గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించడానికి సిద్ధమైంది. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, గ్రామ ప్రజలు, భక్తులు ఉత్సాహంగా ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. ఆలయ పురోహితులు విజయ్ స్వామి మహోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం రోజు గోపూజ, వినాయక పూజ, పుణ్యాహవచనం, యాగశాల సంస్కారం, గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. శుక్రవారం మంటప పూజలు, యంత్రాలకు మహాన్యాసపూర్వక అభిషేకాలు, లక్ష్మీ నరసింహ స్వామివారికి సుదర్శన హోమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ హోమ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ప్రధాన ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదివాస హోమాలు, రత్నన్యాసం, విగ్రహ స్థాపన, కలాన్యాసం, మహాబలి నివేదన, ఆశీర్వచనం కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. గ్రామ పెద్దలు , నిర్వాహకులు భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్ చేసిన తహసిల్దార్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామ సమీపాన ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబి ని సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆర్ఐ భాస్కర్ రెడ్డి సిబ్బందితో కలిసి ఇందుకూరు గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, ఒక జెసిబి ని గుర్తించడం జరిగిందన్నారు. మట్టి తరలింపుకు ఎటువంటి అనుమతులు పత్రాలు వారి వద్ద లేకపోవడంతో సీట్ చేయడం జరిగిందన్నారు. మండలం లో అక్రమంగా ఇసుక మట్టిని తరలించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దేమకేతేపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండల కేంద్రానికి చెందిన దేమకేతేపల్లి గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ శివాజీ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు, స్వరాజ్య స్థాపనలో చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జై శివాజీ నినాదాలతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించి గ్రామ ప్రజలకు భోజనాన్ని అందజేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గురుమూర్తి. మురళి మోహన్. గోవర్ధన్. ఈశ్వర్. నవీన్.శ్రీకాంత్. సతీష్.విక్కీ కుమార్. శివ. శ్రీకాంత్ గోవర్ధన్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు అప్‌గ్రేడ్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### కొత్తచెరువు అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ఎస్ సతీష్ కుమార్








**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలోని కొత్తచెరువు అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్‌లోని రిజిస్టర్లు, కేసు రికార్డులు, అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని, స్టేషన్ పరిధిలో నేరాల యొక్క పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రతి కేసు దర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని, చిన్న విషయాన్నీ కూడా నిర్లక్ష్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీల నివారణకు అడ్డుకట్ట వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పేకాట, మట్కా, గంజాయి వంటి వాటిపై దృష్టి సారించడంతో పాటు, రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అక్రమాలు, అవినీతి వంటి చర్యలకు ఏ మాత్రం తావు ఇవ్వకూడదని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎవరైనా సిబ్బంది వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రత పరిరక్షణలో ఎల్లప్పుడూ ప్రజలతో సమన్వయం కొనసాగించాలని, "ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం , పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వంటి విభాగాలను కూడా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కదిరిగేట్ నిర్వాసితులకు రూ.10.74 కోట్ల చెల్లింపు

**- ఫ్లైఓవర్ పనులు ఇక వేగవంతం**
**- హరీష్ బాబు వ్యాఖ్య..**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం అభివృద్ధికి అత్యంత కీలకమైన కదిరి గేట్ ఫ్లైఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్య పాలన కారణంగా నిలిచిపోయిందని, ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజలకు హామీ ఇచ్చారని, గెలుపొందిన తరువాత ఆ హామీని నిలబెట్టుకుంటూ బాధితులకు పూర్తి న్యాయం చేయడం ప్రారంభించారని హరీష్ బాబు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ మొత్తం (2025--2026): ?10,74,43,588 చెల్లింపులతో నిర్వాసితుల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడగా, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ధర్మవరం ప్రజల సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు చూపుతున్న నిబద్ధత ప్రజలకు నమ్మకం కలిగిస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధి పథంలో ధర్మవరం ను ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు.

# చిన్నారుల మేధస్సుకు పదును.. ఆకట్టుకున్న 'చిగురు' వైజ్ఞానిక ప్రదర్శన



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని టింబక్టు కలెక్టివ్ – చిగురు ఆధ్వ ర్యంలో స్థానిక పిల్లల మరియు యు వత వనరుల కేంద్రం లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. చిన్నారులు తమ సృజనా త్మకతతో రూపొందించిన నమూనాలు ఆలోచింపజేశాయి.ఈ ప్రదర్శన లో విద్యార్థులు మొత్తం 105 వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు బబ్లూ గంగూలీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య ప్రతి స్టాల్‌ను సందర్శించి, పిల్లలతో ముచ్చటించారు. నమూనాల వెనుక ఉన్న సైన్స్‌ను అడిగి తెలుసుకుంటూ వారిని ఉత్సాహపరిచారు. సైన్స్ పట్ల చిన్నప్పటి నుంచే కుతూహలం పెంచుకోవాలని వారు సూచించారు. నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.
ఈ ప్రదర్శనలో సీకేపల్లి మండలంలోని జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, ప్రకృతి బడి, ప్రతిభా వికలాంగుల పాఠశాల విద్యార్థులు.. అలాగే పెనుకొండ మండలంలోని గుట్టూరు, మునిమడుగు, వెంకటగిరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మొగ్గ సమైఖ్య, బిటుబి సెంటర్ పిల్లలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ప్రసన్న కుమార్ నాయుడు, టింబక్టు మేనేజర్లు విభ, శ్రీకాంత్, మహేష్, కోఆర్డినేటర్లు వై.రామన్న, అడవి రాముడు, యామిని, అబ్దుల్లా, చిగురు సిబ్బంది, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ గౌరవానికి ప్రతీకగా శివాజీ జయంతి ఉత్సవాలు

**- హరీష్ బాబు**
**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి**




**మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి 399వ జయంతి సందర్భంగా సత్యన్న సేన ఆధ్వర్యంలో మహా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు వైభవంగా జరిగింది. ఈ మహా శోభాయాత్ర పట్టణంలోని చౌడమ్మ గుడి, గాంధీనగర్ ప్రాంతం నుంచి ప్రారంభమై అటల్ బిహారీ వాజ్‌పేయి సెంటర్ వరకు భక్తి, ఉత్సాహం, దేశభక్తి నినాదాల మధ్య ఘనంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖ వివేకానంద, వీహెచ్పీ విభాగ్ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...., శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో అపూర్వమైన యోధుడు, ధర్మ పరిరక్షకుడు, ప్రజా నాయకుడని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా పెట్టుకుని అనేక కోటలను స్వాధీనం చేసుకొని శక్తివంతమైన సామ్రాజ్యానికి పునాది వేసిన మహానుభావుడని వివరించారు. శివాజీ మహారాజ్ గారు నిర్మించిన కోటలు కేవలం రక్షణ కోటలు మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సంకల్పానికి ప్రతీకలని చెప్పారు. శత్రువుల కంటే తక్కువ సైన్యం ఉన్నప్పటికీ ధైర్యం, తెలివైన వ్యూహాలతో అనేక యుద్ధాల్లో విజయాలు సాధించి శక్తివంతమైన శత్రువులను ఓడించిన గొప్ప యోధుడని తెలిపారు. ముఖ్యంగా విదేశీ పాలన నుంచి దేశాన్ని రక్షించాలనే లక్ష్యంతో పోరాడి అనేక యుద్ధాలలో విజయం సాధించి ప్రజల గౌరవాన్ని కాపాడిన మహారాజుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన గెరిల్లా యుద్ధ విధానంతో శత్రువులపై ఆకస్మిక దాడులు చేసి విజయం సాధించిన యుద్ధనిపుణుడని చెప్పారు. మహిళలను అత్యంత గౌరవంతో చూడాలని తన సైన్యానికి కఠిన ఆదేశాలు ఇచ్చిన నాయకుడిగా, మత, కుల, వర్గ భేదాలు లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసిన పరిపాలకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారని వివరించారు. ప్రజల సంక్షేమమే రాజధర్మమని భావించి న్యాయబద్ధమైన పరిపాలన అందించిన ఆదర్శ రాజు అని తెలిపారు. శివాజీ మహారాజ్ జీవితం ధైర్యం, స్వాభిమానం, దేశభక్తి, ధర్మ పరిరక్షణకు నిలువెత్తు ఉదాహరణ అని పేర్కొంటూ, అలాంటి మహనీయుడి జయంతిని ఘనంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో దేశభక్తి, స్వాభిమానం, ఐక్యత భావనలు మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, మహానాయకుడి ఆశయాలను తరతరాలకు చాటడం మనందరి కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాళ్ళు, ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ, మండలాల అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ ఆప్యాయత ప్రేమను మరువలేము..

**-పరిటాల సునీత, శ్రీరామ్**



**రామగిరి మేజర్ న్యూస్:** చిన్న వయసులోనే ఎంతో పరిణతి చెందిన నాయకుడిగా మంత్రి నారా లోకేష్ కనిపిస్తున్నారని ఆయన ఆప్యాయత ప్రేమను మరువలేము అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తనయుడు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నారా లోకేష్ ఇచ్చిన ఆత్మీయ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ ఆయన సతీమణి జ్ఞాన పాల్గొన్నారు. మంత్రి లోకేష్ ఎమ్మెల్యే సునీతమ్మను అమ్మ అంటూ సంబోధిస్తూ ఎంతో ఆపాయంగా పలకరించారు.. పరిటాల శ్రీరామ్ దంపతులు లోకేష్ దంపతులకు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మవరం చేనేత పట్టు వస్త్రాలను బహుకరించారు. భవిష్యత్తులో నారా లోకేష్ ఉన్నత శిఖరాలకు వెళ్తారని రాజకీయాల్లో ఒక ఐకాన్ గా ఉంటారని పరిటాల పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు.

## అడదాకులపల్లి గ్రామంలో రీ సర్వే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం అడదాకులపల్లి గ్రామంలో రీ సర్వే కార్యక్రమంలో భాగంగా జాయింట్ పట్టాదారుల భూముల విభజన (స్ప్లిట్) ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. గత వారం మూడు దఫాలుగా తహశీల్దారు స్వాతి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి, సంబంధిత రైతుల సమక్షంలో రికార్డులు పరిశీలించబడినవి. సర్వే నంబర్లు 152 మరియు 155లో ఉన్న రేగడి భూములపై గట్లను మ్యాప్‌లో గుర్తించి, పంపుల మార్పులను రైతులకు తెలియజేయడం జరిగింది. గురువారం మార్పు చేసిన గట్లను భూమిపై ప్రత్యక్షంగా చూపించి, అవసరమైన చోట రైతుల సమక్షంలో స్వల్ప సవరణలు చేయడమైనది. ఎస్ వై ఎన్ఓ. 152 మొత్తం విస్తీర్ణం 252.68 ఎకరాలలో 145.00 ఎకరాలు, ఎస్ వై ఎన్ఓ. 155 మొత్తం విస్తీర్ణం 248.94 ఎకరాలలో 190.00 ఎకరాలు. మొత్తం 160 మంది రైతుల భూములు జాయింట్ నుండి విడదీసి (స్ప్లిట్ చేసి) వ్యక్తిగత హద్దులు నిర్ధారించడమైనది. మిగిలిన జాయింట్ భూముల విభజన ప్రక్రియను పూర్తి చేయుటకు రేపు మరియు మరునాడు కూడా తహశీల్దారు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గ్రామంలో భూముల వద్దకు హాజరై కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమంలో తహశీలారు స్వాతి, మండల కన్వీనర్ దండు ప్రసాద్, మండల సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్ఓ సాయి, వీఎస్ రఘు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎంపీడీవో



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని పోలేపల్లి పంచాయతీ అక్కంపల్లి గ్రామం నుండి శ్రీ చిన్నరాయ స్వామి దేవాల యంలో సిసి రోడ్డు మంజూ ైనది. గురు వారం మంజూరైన ఈ సిమెంట్ రోడ్డుకు రామగిరి ఎంపీడీవో గంగావతి భూమి పూజ చేశారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే చెన్నరాయి స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శంకర్, పోలేపల్లి పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎద్దుల బండ్ల పోటీలకు పేర్లు నమోదు చేసుకోండి

**- సునీతా శంకర్ లాల్ నాయక్**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం కరావులపల్లి తాండ వద్ద వెలసిన అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నందు ప్రతి ఏటా శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది మర్చి 28 శ్రీరామ నవమి పండుగ రోజు ఎద్దుల బండ్లు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సునీతా శంకర్ లాల్ నాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఎద్దుల బండ్లు పోటిల్లో పాల్గొనేందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణ దాత సునీతా శంకర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎద్దుల బండ్లు పోటీలు శ్రీరామ నవమి పండుగ రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోటీలు జరుగుతాయని అయన పేర్కొన్నారు. ఎద్దుల బండ్లు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు మొదటి బహుమతి 1లక్ష రూపాయలు రెండోవ బహుమతి రూ.70వేలు మూడోవ బహుమతి రూ.50వేలు నాలుగోవ బహుమతి రూ.30వేలు రూపాయలు చొప్పున బహుమతులు ఎద్దుల బండ్లు పోటిల్లో గెలుపొందిన విజేతలకు అందిస్తున్నట్లు సునీతా శంకర్ లాల్ నాయక్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తిప్పా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కార్యాలయం వద్ద

# ఉద్రిక్తత

### – పట్టణ సీఐ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకులు ఆగ్రహం





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పట్టణ సీఐ శివ రాముడు విధి నిర్వహణలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, టీడీపీ నాయకులను వేధిస్తున్నారని, స్థల వివాదంలో ఒక వర్గం వారిని స్టేషన్కు పిలవడం అన్యాయం అంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి స్థానిక సీఐ కార్యాలయం వద్దకు చేరడంతో కొద్దిపాటి ఉద్రిక్తత నెలకొంది. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఒక పక్షం అనుకూలంగా ఉంటూ టిడిపి నాయకులు కార్యకర్తల పై చిన్న ఫిర్యాదు వచ్చిన స్టేషన్కు పిలిచి మానసిక చర్యలకు వేధింపులకు గురి చేస్తున్నారని, ఫిర్యాదులపై విచారణ జరుపకనే కేసు నమోదు చేసి బైండోవర్ పేరిట వేధిస్తున్నారని వారన్నారు. పట్టణ శివారులో తమ సొంత స్థలంలో అన్ని హక్కులు ఆధారాల తో ఇల్లు నిర్మించు కుంటున్న సుధాకర్, విశ్వనాథులపై బయట వ్యక్తులు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎటువంటి విచారణ చేయకనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, నేరస్తుడిలా వారిని స్టేషన్ పిలిపించి అవమానించారని వారు ఆరోపించారు. సమ్మతిత స్థలంపై హక్కులు ఆధారాలు ఉన్న స్టేషన్కు వారిని పిలిపించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న డి.ఎస్.పి టిడిపి నాయకులతో సంప్రదించి వారికి తగు న్యాయం అందిస్తామని హామీ ఇవ్వడంతో టిడిపి శ్రేణులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా సంకేపల్లి జాతరలో జరిగిన చిన్న గొడవ పై టిడిపి నాయకులపై కేసు నమోదు చేశారని, స్థానిక గేటు కొట్టాల వద్ద ఎటువంటి సంఘటన జరగక పోయినా వైసిపి ఫిర్యాదు మేరకు టిడిపి కార్యకర్తలపై కేసులు నమోదు చేశారన్నారు. దొరగల్లు గ్రామంలో జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు నాడు ఆయన చిత్రపటాలను ప్రదర్శిస్తూ రక్తాభిషేకం చేసి ప్రజలను భయాందోళనకు గురిచేసిన స్పందించలేదని, ఆ సంఘటన రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి వెళ్లడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. 16వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా వీర నారాయణ స్వామి పరీక్షలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వాహనానికి అడ్డుపడ్డారని పలువురు తెలుగుదేశం కార్యకర్తలపై అక్రమంగా కేసు నమోదు చేశారని వారు ఆరోపించారు. ఈ యొక్క పక్షంగా వ్యవహరిస్తున్న సిఐ పై చర్యలు తీసుకోవాలంటూ వారి సందర్భంగా కోరారు. ఈ విషయమై సీఐ శివరాములు మాట్లాడుతూ తమ విధి నిర్వహణ నిబద్ధతతో చేపడుతున్నామని, ఎవరు ఫిర్యాదు చేసిన వాటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని, ఏకపక్షంగా వ్యవహరించడం లేదని తెలిపారు.

## పింఛన్ తొలగించాలని ఎంపీడీవోకు వినతి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టి.ఎన్ పల్లి పంచాయతీ దీన్నేమీదపల్లి కి చెందిన అంజనప్ప పింఛన్కు అనర్హుడు అయినప్పటికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథ కాలు, పింఛన్ అక్రమార్గాన పొందుతున్నారని, విచారించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విశ్వనాథ్, బాబు గురువారం ఎంపీడీవో పార్థసారథికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సత్యసాయి జిల్లా కలెక్టర్ కి ఈనెల 2న గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం పై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గర్భిణులకు బేబీ కిట్టు.. నిత్యావసర సరుకులు పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఓబుల్ రెడ్డి పల్లి గ్రామం నందు పేదరికంలో నివసిస్తున్న చారుపల్లె పల్లవి, పల్లవి కి ఐదు నెలల గర్భవతిగా ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు తన భర్త చారు పల్లి రవీంద్ర మరణించడం జరిగింది. అంతకు మునుపే వారికి ఒక సంతానం మగ బిడ్డ కలరు(4 సంవత్సరాలు), ప్రస్తుతం 9 నెలల గర్భవతిగా ఉండి భర్త మరణించిన పింఛను కూడా లేక, ఏ పని చేసుకో లేక రోజువారీ దినచర్య కి ఇబ్బంది పడుతుందని గ్రహించిన ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ గురువారం ఇంటికి వెళ్లి పుట్టబోయే బిడ్డకు బేబీ కిట్టు, నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. పల్లవికి ధైర్యం చెప్పి భవిష్యత్తులో కూడా తోడుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎద్దుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పోరాటయోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం నగరంలోని మీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్ అధ్యక్షతన చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించి ర్యాలీ నిర్వహించి, భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉన్న చత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1630 ఫిబ్రవరి 19వ తేదీన శవాజీ ,జిజియా భాయ్ పుణ్య దంపతులకు శివాజీ జన్మించాడని, శివాజీ తల్లి చిన్నప్పటినుండి భారత రామాయణ గాధలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసిందన్నారు.శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పిందన్నారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దనే నేర్చుకున్నాడు, తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడన్నారు.సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాటి సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు మొదలు పెట్టాడని తెలిపారు. మహమ్మదీయుల నుంచి భారతదేశాన్ని రక్షించిన శివాజీ ఈ దేశం ఉన్నంతవరకు ప్రతి భారతీయ గుండెల్లో స్థిరంగా నిలిచిపోతారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మారుతి గోవింద్ ప్రసాద్, సాయి వివేక్, ఇలియాజ్, మల్లోబులు, అయ్యన్న, ప్రదీప్, రాజేష్, పవన్ దర్శన్, ఆనంద్, అయ్యన్న, స్థానికులు లింగం నాయుడు, కుమారయ్య, చంద్రశేఖర్ పెద్ద ఎత్తున హిందూ యువకులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు వితరణ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యంగా కుటుంబానికి వైఎస్ఆర్ సీపీ యువ నాయకులు రాజానాయుడు, జనసేన యువ నాయకులు రాంప్రసాద్ నిత్యావసర సరుకులను వితరణ చేశారు. దివ్యాంగ కుటుంబానికి అండగా ఉంటూ నిత్యావసర సరుకులు వారికి అందించడం పట్ల మండల ప్రజలు వీరిని అభినందిస్తున్నారు. కార్యక్రమంలో మద్దిమడుగు సర్పంచ్ నాగరాజు, శశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## " తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు.."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తెలుగు రాష్ట్రాల మీదుగా రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

యశ్వంతపూర్ నుండి ధన్ బాద్ వెళ్ళే నంబర్ 06563 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల 21 నుండి ఏప్రిల్ 25 వరకు ప్రతి శనివారం ఉదయం 07:30 గంటలకు యశ్వంతపూర్ నుండి బయలుదేరి సోమవారం ఉదయం 10:15 గంటలకు ధన్ బాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ధన్ బాద్ నుండి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 06564 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల 23 నుంచి ఏప్రిల్ 27 వరకు ప్రతి సోమవారాల్లో రాత్రి 08:45 గంటలకు ధన్ బాద్ నుండి బయలుదేరి బుధవారం రాత్రి 09:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. ఈరైళ్ళు మార్గమధ్యంలో యలహంక,ధర్మవరం, అనంతపురం,గుత్తి,డోన్, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచిగూడ, కాజీపేట, రామగుండం, బల్హార్షా,నాగ్ పూర్, ఇటార్సీ, పిపారియ,నర్సింగపూర్,మదన్ మహల్, కత్ని, సత్నా,ప్రయాగ రాజ్ చియోగి (అల్హాబాద్), మిర్జాపూర్, మొగల్ సరాయ్,భభుఅ, ససారాం, అనూరాగ్ నారాయణ రోడ్,గయా, కొడర్మా, హజారీ బాగ్ రోడ్, ప్రశాంత్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గుమ్మో స్టేషన్లలో నిలుస్తాయి.

**బెంగళూరు-మాల్డా ప్రత్యేక రైళ్లు:** బెంగళూరు నుంచి మాల్డాటౌన్ వెళ్ళే నంబర్ 06565 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల 22, మార్చి 01,07 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 11:40 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 04:30 గంటలకు మాల్డాటౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మాల్డాటౌన్ నుండి బెంగళూరు వెళ్ళే నంబర్ 06566 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల 25, మార్చి 04,11 తేదీల్లో మాల్డాటౌన్ నుండి సాయంత్రం 04: 00 గంటలకు బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12:45 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు క్రిష్ణరాజాపురం, బంగారు పేట్,జోలార్ పేట్,కాట్పాడి, రేణిగుంట,గూడూరు, ఒంగోలు,విజయవాడ, రాజమండ్రి,దువ్వాడ, కొత్తవలస,విజయనగరం, శ్రీకాకుళం,పలస, బరంపురం, బలుగాన్,ఖుర్ధారోడ్, భువనేశ్వర్,కటక్,భద్రక్,బలాషోర్,ఖరగ్ పూర్, అందుల్, డంకుని,బర్ధమాన్,బొలాపూర్ (శాంతినికేతన్),రామ్ పూర్ హట్,న్యూ ఫరక్కా స్టేషన్లలో నిలుస్తాయి.

## ఆలయ చైర్మన్ రమానందన్‌కు సన్మానం



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు లేపాక్షి అలయ చైర్మన్ రమానందన్ కు లేపాక్షి మండల గౌడ కులస్తులు సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా భక్కాదులు లేపాక్షి ఆలయాన్ని దర్శించుకున్నారని తెలిపారు, ముఖ్యంగా ఆలయ చైర్మన్ రమానందన్ లేపాక్షిలో స్థానిక విద్యార్థులకు పెద్దపీట వేసి సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం కల్పించారన్నారు , ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌడ్, బాలాజీ గౌడ్, శంకర్ గౌడ్, సాయి, కృష్ణ, విశ్వనాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు




**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం చత్రపతి మహారాజ్ శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సనాతన ధర్మాన్ని కాపాడి, హిందూ మహిళల మాన, ప్రాణాలను కాపాడి, మొగలుల నిరంకుశ పాలన చిత్తుచేసిన మరాఠా యోధుడు, మహావీరుడు, హిందువుల ఆరాధ్య దైవం, శ్రీచత్రపతి శివాజీ మహారాజ్.. ఆయన విగ్రహం ఓడిచెరువు మండల కేంద్రంలో హైవే జంక్షన్ దగ్గర ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అంబేద్కర్ కూడలి నందు ఫ్లెక్సీ యెర్పాటు చేసి, జయంతి వేడుకలు జరిపి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డాక్టర్ హరికృష్ణ, యువమోర్చా జిల్లా కార్యదర్శి నరేష్, బిజెపి సీనియర్ నాయకులు రంగారెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగప్ప, వినాయకఉత్సవ కమిటీ సభ్యులు గణేష్, నవీన, అరవింద, వీర,మనోజ్, విష్ణు,చంద్రమౌళి, సురేష్, రామంజి,అజయ్, అనిల్,చరణ్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ : బాలయ్య







**లేపాక్షి మేజర్ న్యూస్: -** మండల పరిధిలోని మానేపల్లి నుండి గౌరిగానపల్లి, కోడిపల్లి ప్రధాన రహదారి నుండి నాగేపల్లి, పి కొత్తపల్లి, రహదారుల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మానేపల్లి నుండి గౌరీగానిపల్లికి 2.60కోట్ల చేపట్టిన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే బాలయ్య భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం పులమతి గ్రామ చెరువులో ఎమ్మెల్యే బాలయ్య గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని చెరువులన్నింటినీ హంద్రీనీవా జలాలతో నింపడం జరుగుతుందన్నారు. రైతులు ఆ నీటిని పొదుపుగా పంటలకు వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని నాగేపల్లి, పి కొత్తపల్లి, కోడిపల్లి ప్రధాన రహదారి వరక 3.50 కోట్లతో ఏర్పాటు చేస్తున్న రహదారికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి శాశ్వత రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామస్థుడు ప్రశాంతంగా గ్రామాలకు చేరుకునే విధంగా రోడ్లను చక్కగా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుకు ప్రత్యేక ఐడి ఉంటేనే 20వ విడత పీఎం కిసాన్ నిధులు

-ఏ డి అల్తాఫ్ అలీఖాన్

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**మండలములో రబి సీజన్ లొ సాగు చేసిన పంటలను ఈ పంట ద్వారా రైతు సేవ కేంద్ర ఇంచార్జి లు నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ యాప్ ద్వారా ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. మండలములోని పొడరాళ్ల, రోటరీపురం, కేకే అగ్రహారం గ్రామములలో ఈ రోజు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భూమి వున్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను కేంద్రప్రభుత్వం ఇస్తారని అది లేనిచో 20 వ విడత పీఎం కిసాన్ నిధులు జమ కావని తెలియజేసారు. మండలములో ఇంకా 1860 మంది రైతులు ఐడి నమోదు చేసుకోలేదని కావున వెంటనే నమోదు చేసుకోవాలని తెలియజేసారు. నమోదు చేసుకొనడానికి ఈ నెల 28 వ తేదీ ఆఖరు అని తెలియజేసారు.అద్దెకు కిసాన్ డ్రోన్ ల కొరకు రైతు సేవ కేంద్ర ఇంచార్జి లను కలసి నమోదు చేసుకోవాలని, అప్లికేషన్ ఆండ్రాయిడ్



మొబైల్ వున్న ప్రతి రైతు ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేసారు. లొ మండల వ్యవసాయధికారి శ్యాం సుందర్, రైతు సేవ కేంద్ర ఇంచార్జి లు గుల్ఫా అరెషా, చౌడేశ్వరి, మధు, నవ్య రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నీటి సమస్యకు పరిష్కారం చూపండి

- సమస్య పరిష్కారానికి తక్షణ సహాయంగా రూ.5కోట్లు కేటాయించండి.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను మార్చండి.
- ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి.
- బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే.

మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉందని, సముద్ర మట్టానికి సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల నియోజకవర్గంలో తాగు,సాగు నీటి సమస్య దశాబ్ధాలుగా పేరుకుపోయి ఉందని.....మడకశిర నియోజకవర్గ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు తక్షణ సహాయం క్రింద రూ.5కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి చేశారు.. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం శాసనసభలో ఎమ్మెల్యేల స్పెషల్ మెన్షన్స్ సందర్భంగా ఎం.ఎస్.రాజు తమ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడానికి 20నెలల కాలంలో 200బోర్లు వేశామని వివరించారు. భూగర్భ జలాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలోనూ ఈ సమస్య ఉండడం వల్ల సమస్య పెద్దగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించడానికి అత్యవసర నిధులు రూ.5కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాలు, ఒక మున్సిపాలిటీలో ఉన్న ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల మీదుగా ఉన్నటువంటి 11కేవీ, 33కేవీ విద్యుత్ వైర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వైర్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని శాసనసభ వేదికగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కోరారు.



# గోరంట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల ఆఫ్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ను గురువారం అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాన ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, లాకప్, కంప్యూటర్ గదులను, మహిళా హెల్ప్ డెస్క్, పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను ఛేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. స్టేషన్లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఉంచడంతోపాటు నైట్ బీట్లు పెంచాలన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. సిబ్బంది నిబద్ధత తో విధులు నిర్వర్తించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీతో పాటు ఎస్సైలు రామచంద్ర, ఉమాదేవి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తపాలా బీమా మేళాలు

ఎస్పీ నాగూర్ భాష



**బుక్కపట్నం మేజర్ న్యూస్** భారతీయ తపాలా శాఖ ప్రజలం దరికీ భద్రమైన జీవిత బీమా రక్షణ కల్పించాలనే సదుద్దేశంతో, దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 18 నుండి 20, 2026 వరకు "బీమా సంకల్ప్ 3.0" ప్రత్యేక బీమా డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. గురువారం బుక్కపట్నం పోస్ట్ ఆఫీస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా పరిధిలోని హిందూపూర్ డివిజన్ లో, సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసస్, నాగూర్ రెడ్డి బాషా గారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తపాలా బీమా మేళాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి.

ఈ మేళాల ద్వారా ప్రజలకు తపాలా జీవిత బీమా మరియు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, కొత్త బీమా పాలసీలను తీసుకునే విధంగా ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోంది.పి ఎల్ ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్) పథకం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తూ, తక్కువ ప్రీమియంతో అధిక భద్రత కలిగిన జీవిత బీమా రక్షణను అందిస్తుంది. అలాగే ఆర్ పి ఎల్ ఐ (రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్) పథకం గ్రామీణ ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ రెండు పథకాల ద్వారా ప్రజలకు కుటుంబ భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు భవిష్యత్తుకు ఆర్థిక రక్షణ లభిస్తుంది." బీమా సంకల్ప్ 3.0" డ్రైవ్ సందర్భంగా హిందూపూర్ డివిజన్‌లో నిర్వహించిన మేళాలలో దాదాపు 706 కుటుంబాలకు జీవిత బీమా రక్షణ కల్పించబడింది. ఈ సందర్భంగా మొత్తం రూ. 2.29 కోట్ల ప్రీమియం సేకరించబడింది.ఇంకా ఈ తపాలా బీమా మేళాలు కొనసాగనున్నందున, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తపాలా శాఖ అందిస్తున్న పి ఎల్ ఐ మరియు ఆర్ పి ఎల్ ఐ జీవిత బీమా పథకాలను స్వీకరించి తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితంగా చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసస్,నాగూర్ రెడ్డి బాషా, అసిస్టెంట్ డైరెక్టర్ కర్నూలు లాగేనాయక్ పెనుగొండ ఆర్ ఐ ఓ అనిల్ కుమార్ రెడ్డి బుక్కపట్నం సబ్ పోస్ట్ మాస్టర్ మధు కొత్త చెరువు సబ్ పోస్ట్మాస్టర్ మరియు తపాల ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రభుత్వం మేల్కోవాలి, దళితుల ఆత్మగౌరవం కాపాడాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందర ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ బొందిమడుగుల రమేష్ హత్యను మర్చిపోకముందే మరో దారుణం --- అనంతపురం జిల్లా గుత్తి బేతాపల్లి గ్రామంలో బోయగడ్డ నాగరాజు మాదిగ పై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నాం. రాత్రి వేళ దాదాపు 30 మంది గుంపుగా వచ్చి ఇనుపరాడ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేసి ఇంటిని ధ్వంసం చేయడం, కారు-బైక్ పగులగొట్టడం, కులం పేరుతో దుర్భాషలాడటం --- ఇది ఒక్క నాగరాజుపై దాడి కాదు... ఇంకెంత మంది ప్రాణాలు పోతే నాయకులు మేల్కొంటారనీ ఇంకెంత రక్తం కారితే న్యాయం జరుగుతుందనీ ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే ప్రభుత్వం మేల్కొంటుందని ప్రభుత్వం వెంటనే మేల్కొని దళిత గిరిజనులకు రక్షణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సంఘాల నాయకులుగా ప్రశ్నిస్తున్నాం లేనిపక్షంలో ప్రజా సంఘాలు ఏకమై పోరాటాలకు సిద్ధమవుతామనిఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప ఎల్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ తాలూక జేఏసి నాయకులు గంగాధర మా కోడికి గంగాధర బొచ్చుపల్లి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ బంధువుకు అంత్యక్రియలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** బంధువు బంధుత్వం చెయ్యలేని అంత్యక్రియలు మానవత్వ ఆత్మబంధువు లు చేశారు. ఉపవాసం తోనే అంత్యక్రియలు చేసిన ఐఎంఎం మహబూబ్ బాషా అనంతపురం పాత ఊరు తాడిపత్రి బస్టాండ్ లక్ష్మమ్మ గుడి పక్కన ఒక హిందూ పెద్దాయన చనిపోయినాడు. ఎలక్ట్రికల్ షాప్ ఓనర్ ఎజాజ్అహ్మద్ ఐఎంఎం మహబూబ్ బాషా కు ఫోన్ చేసి ఇక్కడ ఒక అనాథ శవం అద్దాల చనిపోయినారని తెలిపారు నేను అక్కడికి వెళ్లి చూడగా చనిపోయినట్టు తెలుసుకొని వన్ టౌన్ సిఐ కి ఫోన్ చేసి తెలిపాను. చుట్టుపక్కల వారి నుండి ఇతనికిఎవరైనా ఉన్నార అడిగాను ఎవరు లేరు అన్నారు ఇతను బిక్షమెత్తుకునే పెద్దయిన కాబట్టి ఎవరూ లేరని సిఐ గారితో పర్మిషన్ తీసుకొనివెంటనే అంతక్రియలకు కార్యక్రమం ప్రారంభించాము అంబులెన్స్ లో తాడిపత్రి బస్టాండ్ రోడ్డు హిందూ స్మశాన వాటిక లో అంత్యక్రియలు పావురాల చంద్రశేఖర్ మాజీ కార్పొరేటర్ శిక్షావలి ఎజాజ్ అహ్మద్ వీరి సహకారంతో పూర్తి చేశాం.



# రచ్చబండను విజయవంతం చేయండి : వైసీపీ నాయకులకు మాజీ తలారి రంగయ్య పిలుపు

## శెట్టూరు మండల వైసీపీ నాయకులతో తలారి రంగయ్య టెలి కాన్ఫరెన్స్




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని వై ఎస్ ఆర్ సి పి కార్యాలయం లో శెట్టూరు మండల వైసీపీ నాయకులతో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 22వ తేదీన పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'రచ్చబండ' కార్యక్రమాన్ని మండలంలో ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి రచ్చబండను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో శెట్టూరు మండల వైసీపీ ముఖ్య నేతలు, ఎంపీపీ, మండల కన్వీనర్ మరియు గ్రామ కమిటీ కన్వీనర్లు, అబ్జర్వర్లు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నీలారెడ్డి పల్లిలో లేగ దూడల ప్రదర్శన

**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నీలారెడ్డి పల్లి గ్రామంలో లేగ దూడల ప్రదర్శన గురువారం నిర్వహించారు . ఈ కార్యక్రమం ను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా ప్రేమ్ చంద్ ప్రారంభించారు. ఈ శిబిరం లో గ్రేడెడ్ ముర్ర , సంకరజాతి మరియు దేశవాళీ జాతులకు చెందిన 66 దూడలు పాల్గొనటం జరిగినది. ఈ కార్యక్రమంలో జేడీ డా ప్రేమ్ చంద్ మాట్లాడుతూ లేగ దూడల ఆరోగ్యపరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈడీ డా వెంకటేష్ మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం తో వీర్య దానం చేయించటం వలన జరిగే లాభాల గురించి వివరించారు. డీడీ డా రమేష్ రెడ్డి మాట్లాడుతూ చూడి పశువులమీద వాటి పోషణ మీద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మేలు జాతి దూడలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు మరియు కార్యక్రమం లో పాల్గొన్న అందరూ రైతులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగినది. కార్య క్రమం లో స్థానిక సహాయ సంచాలకులు డా. రత్న కుమార్, మండల పశు వైద్యాధికారి డా గోవిందరాజు, డా.శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి , సిబ్బంది భానుప్రకాష్, పశువైద్య సహాయకులు, గోపాలమిత్ర లు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఎంపిక

## జిల్లా అధ్యక్షుడు అనంతకు, నియోజవర్గ సమరయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సుదర్శన్ రెడ్డి



**హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం గ్రామానికి చెందిన వైఎస్సీపీ సీనియర్ నాయకుడు, సర్పంచ్ సుదర్శన్ రెడ్డిని వైఎస్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పార్టీ నియమించింది.. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమకు సంయుక్త కార్యదర్శిగా ఎంపిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు..ఈ పదవి ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు... అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేసుకుంటూ, అధినాయకుని సూచన మేరకు, నడుచుకుంటానని ఆయన తెలిపారు.

# రేపు మడకశిర నియోజకవర్గ కుంచిటిగ ఒక్కలిగా సంఘ సమావేశం : మాజీ గౌరవ అధ్యక్షులు హలకూరు కాంతరాజు



**అగళి మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణ సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుంచటిగ వక్కలిగ కళ్యాణమండపంలో శనివారం ఉదయం 10 గంటలకు కుంచటిగ వక్కలిగుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ కుంచటిగ వక్కలిగ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు హలకూరు కాంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ కుంచిటిగ వక్కలిగ సంఘం కార్యవర్గ కాల పరిమితి గత నెలలో ముగిసినందని నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం లో చర్చించడం జరుగుతుందని కావున మడకశిర నియోజకవర్గంలోని కుంచిటిగ వక్కలిగ కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావాలని హలకూరు కాంతరాజు కోరారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ కార్యాలయంలో గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా 2026, 27 అకాడమిక్ ఇయర్ ప్రారంభంకాకున్నా ముందే విచ్చలవిడిగా గడపగడపకు తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా 9వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు అప్పుడే పదవ తరగతి టెస్ట్ బుక్స్ తీసుకోమని విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తూ తల్లిదండ్రుల దగ్గర వేల రూపాయలు కట్టించుకొని బుక్స్ అమ్మడం జరుగుతోందని మండిపడ్డారు. ఫీజులు కూడా విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని, ఇంత అరాచకాలకు పాల్పడుతున్నటువంటి కార్పొరేట్ విద్యా సంస్థల పైన గుంతకల్ ఎంఈఓ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్నరని పేర్కొన్నారు. ఈ అరాచకాల పైన ఇప్పటికైనా రెండు కళ్ళు తెరుచుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.భరత్, ట్రెజరర్ బి. రోహిత్, పట్టణ నాయకులు రాజేష్, నవీన్, హర్ష, సాయి, పవన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలగూడుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు..

## 13 గొర్రె పిల్లలు మృత్యువాత...



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండల కేంద్రంలోని గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెల గూడును అంటించడం ద్వారా 13 గొర్రెపిల్లలు చనిపోయాయి. వివరాల్లోకి వెళితే గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సమయంలో రామగిరి గ్రామంలోని ఊరు బయట బోయ ముత్యాలప్పకు చెందిన గొర్రె పిల్లలు ఉంచిన గూడు ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన వలన 13 గొర్రె పిల్లలు చనిపోవడం జరిగింది అని యజమాని ముత్యాలప్ప వాపోయారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇద్దరు వైసీపీ నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాలకు చెందిన ఇరువురి వైసీపీ నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చినట్లు వైఎస్సార్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ప్రకటించింది. బొమ్మనహాళ్ మండలం దేవగిరి గ్రామ సర్పంచ్




రాధిక భర్త ఎంసీహెచ్ రాజ్ కుమార్, డి.హీరేహాళ్ మండలం సోమలాపురం గ్రామం సర్పంచ్ యు. సుదర్శన్ రెడ్డి లను రాష్ట్ర సంయక్త కార్యదర్శులుగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ప్రకటించడంతో వారు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి , నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి లో పార్టీ పదవులు ఇవ్వడంతో మాపై మరింత భారం పెరిగిందన్నారు. రాబోవు స్థానిక ఎన్నికలతో పాటు 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## గ్రంథాలయ వ్యవస్థను బలిపశువు చేయకండి

### గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రంథాలయ వ్యవస్థ ప్రస్తుతం వినాశనం అంచున ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జయరాం గురువారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల లేమి వల్ల గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఆర్థిక సంవత్సరంలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.? గత కొంతకాలంగా గ్రంథాలయాలకు కొత్త పుస్తకాల కొనుగోలు ఊసే లేదని, దీనివల్ల పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం దినపత్రికల బిల్లులు కూడా చెల్లించలేని స్థితికి వ్యవస్థ చేరుకుందన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీలు ప్రజల నుండి వసూలు చేసిన లైబ్రరీ సెస్‌ను చట్టప్రకారం గ్రంథాలయ సంస్థకు చెల్లించడం లేదు. ప్రభుత్వం వీటిపై తక్షణమే పర్యవేక్షణ చేపట్టి బకాయిలు వసూలు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించారు.?రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అందక వృద్ధాప్యంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారికి కూడా సకాలంలో జీతాలు అందడం లేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందనీ?ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బకాయి ఉన్న లైబ్రరీ సెస్‌ను, అదనపు బడ్జెట్‌ను విడుదల చేయాలని, కొత్త పుస్తకాల కొనుగోలుకు నిధులు కేటాయించి గ్రంథాలయ వ్యవస్థను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలు



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలు హిందూ జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా గురువారం అనంతపురం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేదిక నాయకులు కేశవరెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హిందూ జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి, హరిహర దేవస్థానం అధ్యక్షులు రవి , జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్ హాజరయ్యారు. ఈ బైక్ ర్యాలీ అశోక్ నగర్‌లోని హరిహర దేవస్థానంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ప్రారంభమైంది. అనంతరం సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, కోర్ట్ రోడ్ మార్గంగా హౌసింగ్ బోర్డ్‌లోని అభయాంజనేయ దేవస్థానానికి చేరుకుని అక్కడ ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సమాజ చైతన్యానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. హిందూ సమాజ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సురేష్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించేందుకు యువత ముందుకు రావాలని, సామాజిక మాధ్యమాల ద్వారా ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి సమాజ ఐక్యత అవసరమని, భారతదేశం ప్రపంచ పటంలో విశిష్ట స్థానం సంపాదించేందుకు ప్రతి పౌరుడు



సహకరించాలని పిలుపునిచ్చారు. కేశవరెడ్డి, ఈ వేడుకలో భారీగా పాల్గొన్న హిందూ యువతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు మరియు వందలాది మంది యువత పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.




## రాప్తాడు నియోజవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టును స్థిరీకరించండి

**మంత్రి రామానాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**
**చెన్నేకొత్తపల్లి మండలంలోని ఎం.ఐ.ట్యాంకులకు నీరందించాలని కోరిన సునీత**
**సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు**

చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్) హంద్రీనీవా ప్రాజెక్ట్ ఫేజ్- 2 కింద రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 1,03,362 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ఆయన ఛాంబర్ లో కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో గతంలో చేపట్టిన హంద్రీనీవా ప్రధాన కాలువ వివిధ ప్యాకేజీల నందు ప్రతిపాదించిన కొంత ఆయకట్టు స్థిరీకరణ కాకుండా తొలగించబడిందన్నారు. దీని వలన ఆరుతడి, మెట్ట భూములకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, సి.కే. పల్లి, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, కూడేరు మండలాల్లోని రైతులు వర్షాభావ పరిస్థితులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాప్తాడు పర్యటనకు వచ్చిన సమయంలో అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తామని



హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మా నియోజకవర్గంలో నీరు లేక చాలా ఎకారల భూమి బీడుగా ఉందన్నారు. అందుకే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఉప కాలవలుదనిర్మాణం చేపట్టాలని కోరారు. ఇందుకు అధికారులు 1,03,362 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా డీపీఆర్ తయారీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం రూ.17.628కోట్లకు అంచనాలు సిద్ధం చేశారని.. వీటిని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెన్నేకొత్తపల్లి మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో భూగర్భ జల మట్టం తీవ్రంగా తగ్గిపోయి సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. మండలంలోని వెంకటంపల్లి, ఓబుళంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలాయిపల్లి, పెద్ద మొగలాయిపల్లి, మేడా పురం, కనముక్కల గ్రామాల రైతులు, గ్రామస్తులు నీటి కోసం కష్టాలు పడుతున్నారన్నారు. కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం ఎం.ఐ. ట్యాంకులకు నీటిని సరఫరా చేసి సాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. దీని వలన చెరువుల కింద ఉన్న వందల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటంతో పాటు పరిసర వ్యవసాయ బోర్‌వెల్లల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందన్నారు. అలాగే తాగునీరు, పశువుల అవసరాలు కూడా తీరుతాయన్నారు. వెంకటంపల్లి గ్రామ సమీపంలో హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ నుంచి కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం ఎం.ఐ. ట్యాంకుకు కాలువ తవ్వకం చేపట్టేందుకు రూ.6.30 కోట్లు వ్యయం అవుతుందన్నారు. ఈ నిధులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత ఈ రెండు అంశాల వినతి పత్రాలు ఇవ్వగా.. మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించారు. అధికారుల ద్వారా నివేదికలు తీసుకుని.. నిధులు కచ్చితంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### – శ్రీ పోతురాజు ప్రసాద్

**లేపాక్షి మేజర్ న్యూస్ :** స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు గురువారం నాడు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గౌరవ అధ్యక్షుడు, ఇదే పాఠశాల పూర్వ ప్రధానాచార్యులు అయిన పోతురాజు ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని, ఈ సమయంలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తాను గతంలో ఈ పాఠశాలలో ప్రధానాచార్యులుగా పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థులు పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతో



ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. చదువుతో పాటు సామాజిక స్పృహ, మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారానే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆయన పేర్కొన్నారు. ఇదే గురుకులం లో చదివిన సురేష్ డిప్యూటీ కలెక్టర్ సాధించి మన లేపాక్షి కి పేరు ప్రతిష్టలు తెచ్చాడని మీరు కూడా అలాగే ప్రయత్నం చేయాలని అన్నారు అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఆర్. సుందర్ రాజు , అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన, పాఠశాల ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ శ్రీ ముస్తఫా గారు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కమిటీ సభ్యులు విశ్రాంత సూపరింటెండెంట్ టి వి రమణ, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రుషికేశ్, గోపీనాథ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు విలువైన సూచనలు అందించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ పోతురాజు ప్రసాద్ ని ,కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్ఎస్ఎస్ అరాచకాల నుండి విద్యార్థులను కాపాడండి

### –ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులు బంగి శివ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విశాఖ ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులలో అభద్రతా భావాన్ని కల్పించే దిశగా ఎస్ఎఫ్ఐ , ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్ దాడులు ఆక్షేపణీయమని, ఆర్ ఎస్ఎస్ భారి నుండి విద్యార్థులను కాపాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ ప్రభుత్వాన్ని కోరారు. ప్రశాంతతకు నిలయంగా ఉండాల్సిన క్యాంపస్ లో అలజడులు సృష్టించడం తగదన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా విద్యార్థుల్లో మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఆర్ఎస్ఎస్ ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యార్థులపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్ ను సమర్థిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కమ్యూనిస్టులపై విషం గక్కడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.





# వైభవంగా శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి చిన్నరథోత్సవం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన శైవ క్షేత్రమైన సిద్దేశ్వర స్వామి రథాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ కరే గౌడ్ నరసింహారాజు, ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధి లింగేశ్వర, ప్రత్యేకంగా వివిధ రకాలను పూజలు నిర్వహించి భక్తాదుల నడుమ దేవాలయం నుంచి బస్టాండ్ ఆవరణము వరకు రతాన్ని లాగి భక్తులు తమ మొక్కుబడులను సమర్పించు, వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాన్ని పంచిపెట్టారు. చిన్న భక్తులకు అన్నదాసోహంలో అన్నదానాన్ని ఏర్పాటు చేసి భక్తులు వచ్చిన వారు ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని అన్నదాసోహానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు టిటిడి పాలకమండలి సభ్యులు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసనం మండలి సభ్యులు గుండుమల్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో అన్న దాసోహానికి 101 పాకెట్ల బియ్యాన్ని పంపిణీ చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ చిన్న రథోత్సవ కార్యక్రమంలో స్థానిక దేశం పార్టీ నాయకులు పంచాయతీ కన్వీనర్ తిప్పడం ఎస్సీ సెల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు జయకుమార్ మాజీ సర్పంచ్ కుమారస్వామి గొల్లమానంపల్లి రామచంద్రప్ప క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ శివకుమార్ బూత్ ఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యుడు నాగరాజ్, ఈ రథోత్సవంలో ఎస్సై వలి భాషా ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తాదులు మరియు సిద్దేశ్వర స్వామి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి అసెంబ్లీ ప్రాంగణం సమీపంలో రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి తెలియజేశారు. గుమ్మేపల్లి గ్రామపంచాయితీలో ఏకులనాగేపల్లి గ్రామానికి గుమ్మేపల్లి మీదుగా లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏకులనాగేపల్లి గ్రామంలో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. గుమ్మేపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలన్నారు. కల్లుమడి నుండి గుమ్మేపల్లి మీదుగా పాపినేపాల్యం వరకు బిటి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు.ఏకులనాగేపల్లి గ్రామం నుంచి ఇల్లూరు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు.సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.





## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

**కుందుర్పి (మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన కుందుర్పి లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం కన్నుల పండువగా నిర్వహించారు.స్థానిక రామాలయం వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటాని ఏర్పాటు చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఊరేగింపుకార్యక్రమంలో చత్రపతి శివాజీ చిత్రపటాన్ని గ్రామపురవీధుల గుండా పెట్రోల్ బంక్ వరకు ఊరేగింపు చేశారు.ఈసందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్య,సాహసాలను,స్వదేశీ భక్తి కోసం ఆయన అలువర్చు కున్న విధానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనేకమంది గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను మోసం చేసి పరారైన యువకుడు

### పోక్సో కేసు, నమోదు పూర్తిస్థాయిలో విచారణ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగుచూసింది. మైనర్ బాలికను మోసం చేసిన ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి పరారైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రాంనగర్ ప్రాంతంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న మైనర్ బాలికను గత కొన్ని రోజులుగా నిందితుడు మాటలతో మభ్యపెట్టి మోసం చేసినట్లు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిన్న బస్టాండ్ వద్దకు రావాలని చెప్పిన నిందితుడు, బాలికను అక్కడికి పిలిపించి ఆ తర్వాత పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక అదృశ్యమైన విషయమై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నిందితుడు వజ్రకరూరు సమీపంలోని ఓ తాండాకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. మైనర్ బాలిక మిస్సింగ్ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఫోకస్ కేసుగా నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. నాలుగో పట్టణ సీఐ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ కేసును మహిళా డీఎస్పీ మహబూబ్‌బాషా స్వయంగా పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. బాలికను త్వరగా గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనతో నగరంలో ఆందోళన నెలకొనగా, మైనర్‌లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలంలో పెనుకొండ విశ్వహిందూ పరిషత్ సభ్యులు బజరంగ్దళ్ సభ్యులు రాష్ట్రీయ స్వయం సేవక్ సభ్యులు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతిని పెనుకొండ నందు ఘనంగా నిర్వహించి ఘనమైన నివాళిని అర్పించడం జరిగింది. ఆయన హిందూ ధర్మం కోసం చేసిన సేవలను ఈ సమావేశంలో ప్రతి ఒక్కరు పునస్మరణ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ



మహారాజ్ మహానుభావుడు అని, ఆయన ఈ దేశానికి రెండు గొప్ప సేవలు అందించారన్నారు. ఒకటి ఆర్ష ధర్మాన్ని నిలబెట్టడానికి గోవులను రక్షించారు. గోవధ యధేచ్ఛగా జరుగుతున్న రోజుల్లో, గోవులను రక్షించడాన్ని జీవన కర్తవ్యంగా పెట్టుకుని గోవులను కాపాడిన వారు శివాజీ. అలాగే రెండవది స్త్రీలను రక్షించి, వారికి నమస్కరించటం. ఆయన శత్రువులు వివాహం అయిపోయినటువంటి స్త్రీలను కూడా తీసుకెళ్ళి మానభంగం చేస్తుంటే, ఆ స్త్రీలను రక్షించి, కనపడిన ప్రతీ స్త్రీనీ అమ్మవారిగా చూసి పసుపు, కుంకుమ, గాజులు ఇచ్చి, నమస్కరించినటువంటి ఘనత శివాజి మహరాజ్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు బజరంగ్దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీకి ఘన నివాళులు..

**రామగిరి మేజర్ న్యూస్:** మరాఠా సామ్రాజ్య వ్యవస్థాపకుడు, యోధుడు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని రామగిరి మండలంలోని పేరూరు ఎం.జె.పి గురుకుల పాఠశాల చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు నీటి రంగులు (వాటర్ కలర్స్) తో శివాజీ చిత్రాన్ని సుందరంగా చిత్రీకరించి ఆయనపై తన అభిమానాన్ని చాటుకున్నారు.



## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ కు ఘన స్వాగతం

### త్వరలోనే ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు ఇళ్ల పట్టాల పంపిణీ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గురువారం జిల్లా కేంద్రానికి ఇచ్చేయడంతో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. త్వరలోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, దళిత



ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణీలతో కలిసి పెద్ద ఎత్తున... కురుగుంట గ్రామంలో 41/1 లెటర్ లో 171 మందికి రెవెన్యూ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆర్ దాస్, అమర్, దబ్బల శ్రీరాములు, పెద్దోఓబులేసు, సీఎం నరసింహులు, తాడిమరి నాగరాజు, టి శంకర్, జ్యోతి ఆర్ట్స్ రాము, దీక్షిత్ ,నాగమ్మ, సప్లయర్ శివ ,శాంతి ,పద్మావతి, జిల్లా అధ్యక్షులు హరి ,ముఖ్యఅతిథిగా బేకరీ గంగాధర్, శ్రీకాంత్, దొడ్డప్ప ,కదిరప్ప, మంజు ,సవారప్ప , పెనుకొండ రామాంజీ ,ఎర్రి స్వామి పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే 2029 ఎన్నికలే లక్ష్యంగా, అణగారిన వర్గాల గొంతుకగా ప్రజాబలం సంఘం సరికొత్త రాజకీయ విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామప్ప నాయక్ పేర్కొన్నారు. గురువారం ప్రజాబలం సభ్యుల సమావేశంలో రామప్ప నాయక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరాం, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను పుణికిపుచ్చుకుని, గ్రామాల్లో నిద్రిస్తున్న యువశక్తిని మేల్కొల్పడమే తమ ధ్యేయమని తెలిపారు.ప్రజాబలం సంఘం కన్వీనర్లు బంధం రమేష్, చుట్ట ప్రసాద్ ,అనీఫ్, మేఘన, సుకన్య ,ధనలక్ష్మి, రోషన్, పులి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో హామీలు
# అమలు చేయాలి
### – 25న ఛలో విజయవాడ

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమ లులో నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ ఈనెల 25న చలో విజయ వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చ కపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పిఆర్సి అలస్యమవుతున్న కనీసం పిఆర్సి కమిటీ కూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పిఆర్సి ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి నెల నెల వేలల్లో నష్టపోతున్న, నష్ట నివారణ చర్యలో భాగంగా మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పిఆర్సి కమిటీని నియమించి, 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పిఆర్సి, డిఏ బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎస్, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న చలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మురళి, పర్వతరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,గంగాధర్ యాదవ్, శంకర్ రెడ్డి, పూర్ణానంద రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులు, శంకర్, అంజి, షఫీ, ఆనంద రెడ్డి, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణదుర్గం 6/2 రిగ్ బోర్‌వెల్స్ ఓనర్స్
# అసోసియేషన్ నిరవధిక సమ్మె

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: తాలూకా ప్రజలకు ,రైతులకు, ఏజెంట్లులకీ రిగ్ బోర్‌వెల్స్ యజమానులు తెలియజేయడం ఏమనగా గత కొద్ది రోజులుగా బిట్ రేట్ ,ఆయిల్ రేట్లు, యామర్ రేట్లు,ఇతర బోర్‌వెల్స్ సంబంధించిన వస్తువులు అన్నీ రేట్లు పెరగడం వల్ల పాత రేట్లకు బోరులు వేయడానికి మాకు గిట్టుబాటు అవ్వడం లేదు, అందుకూగాను కళ్యాణదుర్గంలో మోడల్ స్కూల్ దగ్గర రిగ్ బోర్‌వెల్స్ యజమానుల నిరోధక సమ్మె .రైతులు,ప్రజలు అందరు మా కష్టం అర్థం చేసుకోని మాకు గిట్టుబాటు ధర కల్పించలని ధినికి అందరు సహకరించాలని కోరుతున్నాము బోర్‌వెల్స్ యజమాని లక్ష్మణమూర్తి అధ్వర్యంలో జరుగుతుంది.ఈ సందర్భంగా రిగ్ బోర్ వెల్ అసోసియేషన్ యజమానులు అంతా లక్ష్మణమూర్తికి ఘన సన్మానం చేశారు.






## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రహరీ నిర్మాణ పనులు

కదిరి, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని నిజాంవలి కాలనీలోని 13,14, 15 వార్డులకు సంబంధించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీగోడ దాదాపు రూ.10లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టే పనులకు కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ కెవెన్ దిల్షాదున్నిసా బహావుద్దీన్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహబూబ్ బాషా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు, ఇలాహి, మార్కెట్ నౌషాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఐసి కోఆర్డినేటర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కుందుర్పి(మేజర్ న్యూస్) మండలకేంద్రమైన కుందుర్పి లో ఎంఐసి కోఆర్డినేటర్ల అసోసియేషన్ నూతన క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు తిప్పేస్వామి,లక్ష్మీదేవిలు గురువారం ఆవిష్కరించారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఐసి కోఆర్డినేట్ అనంతపురం జిల్లా ప్రధానకార్యదర్శి దాదావలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు.మండల విద్యాశాఖలో కీలకమైన పనులు నిర్వహిస్తున్నా తాము అనేక సమస్యలకు ఇబ్బంది పడుతున్నామని, ప్రధానంగా హెచ్ఆర్ పాలసీ పిఎఫ్ పీహెచ్ఎస్ లాంటి కనీస సౌకర్యాలు అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. మీ సమస్యలను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈరప్ప,తిప్పేస్వామి, విజయ్ కుమార్, సీఆర్పీలు మోహన్ బాబు నరసింహులు, అనితమ్మ తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంసిహెచ్ రాజ్ కుమార్ ఎంపిక

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దేవిగిరి గ్రామానికి చెంది ఎంసిహెచ్. రాజకుమార్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపికయ్యారు. వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు, గోవిందరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిక చేసినట్లు మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. నేను ఎంపిక పట్ల మండల కన్వీనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈయన ఇలాంటి పదవులు ఎన్నెన్నో అందుకోవాలని కోరారు.

## నూతన బోరుబావికి మోటార్, పైపులు ఏర్పాటు



మడకశిర, రూరల్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు చందకవర్ల పంచాయతీ దిగువ అచ్చంపల్లి గ్రామంలో స్థానిక తెదేపా నాయకుల ఆధ్వర్యంలో నూతన బోరు బావి ఏర్పాటు చేయడంతో ఆ బోరు బావిలో పుష్కలంగా నీరు లభించిన సందర్భంగా గురువారం స్థానిక తెదేపా నాయకులు బోరు బావుకి పైపులు మోటార్లను అమర్చి గ్రామ ప్రజలకు తాగునీటికి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా తమకు తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని లోకోజుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి ని పాఠశాల ఉపాధ్యాయులు శివశంకర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1630 ఫిబ్రవరి 19న శివనేరి కోటలో జన్మించిన బాల శివాజీ తన తల్లి దేశభక్తి బోధనతో చిన్న వయసులోనే బానిసత్వాన్ని తిరస్క రించిన సింహస్వభా వికుడిగా ఎదిగారు. ప్రజలే రాజ్యం ప్రజలకే స్వరాజ్యం ఇదే ఆయన మహాసంకల్ప మని తెలియజేశారు. టోర్నాకోట ను స్వాధీనం చేసుకున్న ఆ చిన్న యోధుడు తర్వాత మొగల్ సామ్రాజ్యానికి సవాలు విసిరిన మహా నాయకుడు అయ్యాడు. గెరిల్లా యుద్ధ మని కొత్త చరిత్రను సృష్టించాడు. ప్రజల కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన నాయకత్వం మహిళల గౌరవాన్ని కాపాడిన రాజధర్మం రైతు గిరిజన సామాన్య ప్రజల పరిరక్షణ ధైర్యం ఉన్నవాడు భయాన్ని జయిస్తాడని తెలిపారు. సంకల్పం ఉన్నవాడు సామ్రాజ్యాలను సృష్టిస్తాడని ధర్మ మున్న నాయకుడు చరిత్రలో అమరుడు అవుతాడని నిస్స హాయం కాదు సేవే మన లక్ష్యమని తెలియజేశారు.


## సాయిరాం రెడ్డి 34వ వర్ధంతి
### – తల్లిదండ్రులు సేవా కార్యక్రమాలు




నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన సాయిరాం రెడ్డి 34 వర్ధంతి సందర్భంగా గురువారం తల్లిదండ్రులైన సాయిరాం ట్రస్ట్ చైర్మన్ సాంబశివారెడ్డి, ఆయన భార్య సీఎం వెంకటరమణమ్మ, సేవా కార్యక్రమాలు చేపట్టారు. సాయిరాం రెడ్డి జ్ఞాపకార్థం పూలకుంట లోని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు కూర్చునేందుకు రూ. 50వే లు వేచించి షెడ్డు, దిగువ తుపల్లి వద్ద నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయానికి మైక్ సెట్ రూ. 18 వేలు ఆర్థిక సాయం అందిస్తూ దీంతోపాటు నంబులపూలకుంట గ్రామ ప్రజలకు సంబంధించి స్మశాన వాటికలకు మల్ రెడ్డి కుంట సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 281 భూమిలో 70 సెంట్లు పంచాయతీకి అప్పగించాలని తాహసిల్దార్ దేవేందర్ నాయక్ కి సాయిరాం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వినతి పత్రం రూపంలో అందజేశారు. రాబోవు రోజులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు చొరవ చూపు తామని పేర్కొన్నారు.

## ఒక్కలిగా కుల బాంధవుల సమావేశాన్ని
# జయప్రదం చేయండి

అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 19: మడకశిర నియోజకవర్గ కుంచిటిగ ఒక్కలిగా కులబాంధవులకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తూ మాజీ గౌరవ కుంచిటి ఒక్కలిగా సంఘం అధ్యక్షులు హలుకూరు కాంతారాజు ఒక్కలిగల కుల బాంధవుల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21 శనివారం ఉదయం 10 గంటలకు కుల బాంధవుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ విధంగా విషయం తెలియజేస్తూ నియోజకవర్గంలో కుంచిటీగ ఒక్కలిగ సంఘం కార్యవర్గకాల పరిమితి ముగిసినందున నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు చర్చించబడును అందుకుగాను మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి కుంచిటీ ఒక్కలిగా కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా పేరుపేరునా ప్రార్థించుచున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశ ఏర్పాటు స్థలం బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుల బాంధవుల కళ్యాణమండపం మడకశిర నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ గౌరవ కుంచెటి వక్కలిగా సంఘం అధ్యక్షుడు ఆలుకూరు కాంతా రాజు కోరారు.



## కుంచిటిగా వక్కలిగా నూతన కమిటీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
### – రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ కుంచిటిగ సంఘం పదవీకాలం జనవరి 24 వ తేదీ తో ముగియడంతో కొత్త కమిటీని ఎన్నుకోవడం కోసం వచ్చే శనివారం రోజున నూతన కమిటీ ఎన్నిక కై సమావేశం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. కావున నియోజకవర్గ కుంచిటిగ, వక్కలిగా కులబాంధవులందరూ పెద్ద ఎత్తున హాజరై, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



# మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆహ్వానం మేరకు అనంతపురం జిల్లా కూటమి నాయకులతో కలిసి ఉండవల్లి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం సంతోషకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయంగా నారా లోకేష్ అందరిని ఆహ్వానించి, అందరిని ఆప్యాయంగా పలకరించారని తెలిపారు.సాధారణ రాజకీయ సమావేశంలా కాకుండా, ఒక కుటుంబ వేడుకలా స్నేహ పూర్వక వాతావరణంలో సాగిన సమావేశం ఎన్నటికీ మరిచిపోలేని అనుభూతిగా నిలిచిపోతుందని తెలియడజేశారు.సరదా సంభాషణలు, కలిసి భోజనం, పరస్పర ఆత్మీయత మొత్తం కార్యక్రమం మనమంతా ఒకే కుటుంబ సభ్యులమనే భావనను బలపరిచిందని అన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సంస్కృతిని నెలకొల్పుతూ, నాయకత్వంలో మానవీయతకు ప్రాధాన్యం ఇచ్చే మంత్రి నారా లోకేష్ తో కలిసి ప్రయాణించడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు బండారు లీలావతి,రవికుమార్ ,కిన్నెరశ్రీ,సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతిని పురస్కరించుకొని తాడిపత్రి పట్టణంలో బస్టాండ్ సర్కిల్ శ్రీ ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి విగ్రహం నుండి సీబీ రోడ్డు మీదుగా వాల్మీకి సర్కిల్, వైస్సార్ సర్కిల్ మీదుగా టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు గురువారం శోభాయాత్ర నిర్వహించడం జరిగింది . నాయకులు మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని పైన పోరాడిన మరాఠా యోధుడు ఆనాడు మొత్తం హిందూ సమాజం పైన జరుగుతున్న దాడులను ఎదుర్కొని మొగల సా మ్రాజ్యాన్ని పోగొట్టువేలతో ప్రకలించి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపిం చిన గొప్ప వ్యక్తి అటువంటి వ్యక్తి యొక్క జయంతిని ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవడం మంచి పరిణామం వారు చూపిన బాటలో అందరూ నడవాలని వారు కోరారు.ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పలువురు ఆకాంక్షించారు. దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే రామాయణం, మహాభారతం, ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రలను తెలియజేయాలని అన్నారు. అప్పుడే ధర్మం, దేశం అలాగే స్త్రీల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జై భవాని వీర శివాజీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, పోతుల గంగాధర్ యాదవ్ ,పరిస నారాయణస్వామి, కాంబ్లీనాగేష్, అనంత శివారెడ్డి, సిబి మధు, సింగరి రవితేజ ,పవన్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.